

## టీఎస్ ఐపాస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

16లో

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 20, జులై 2023 16 పేజీలు

# ఉధృతంగా.. గోదావరి

**నేడు ఉదయానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ...?**

- డివిజన్ వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు ఉప్పొంగుతున్న ఉపనదులు
- పునరావాస కేంద్రాలను ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్
- వరద విపత్తును ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధం కావాలి
- భయం గుప్పిట్లో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద బుధవారం రాత్రి 9 గంటల సమయంలో గోదావరి 34.7 అడుగులకు చేరుకుని ఉధృతంగా ప్రహిస్తుంది. గోదావరి ఉపనదులైన తాలిపేరు, ప్రాణహిత, కిన్నెరసాని ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడం వలన ఉపనదులన్నీ ఉధృతంగా ప్రహహించి భారీ స్థాయిలో వరద నీరు గోదావరికి చేరుకుంటుంది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి అంచనాలకు మించి అత్యంత వేగవంతంగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇదిలా ఉండగా మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా లక్ష్మీబ్యారేజీ (మేడిగడ్డ) ప్రమాద స్థాయిలో వరద నీరు చేరుకోవడంతో బుధవారం ప్రాజెక్టులోని 59 గేట్లను ఎత్తి 5,25,450 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రాంతంనకు విడుదల చేశారు. దీంతో గోదావరి మరింత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ హెచ్చరిస్తున్నారు.

2 లో..







16లో..

## వర్షాలు, వరదలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా



## మెట్ట పంట రైతులకు.. ఉపశమనం



ఖమ్మం, ప్రభాతవార్త

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూన్ 9న మృగశిర కార్తె ప్రవేశించింది. నాటి నుండి నేటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వానాకాలం వరి పంటల సాగు పరిస్థితి ఏమిటని మదనపడ్డారు. ఈ వానాకాలం

2 లో..



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా అభిలాష అభినవ్

16వ పేజీలో...



## మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

16వ పేజీలో...



# ఉధృతంగా.. గోదావరి

(మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా ఇంచార్జ్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా వరద సహాయక చర్యలపై ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అనేక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వరదల వలన ఎటువంటి విపత్తు సంభవించిన ఎదుర్కోవడానికి యాంత్రాంగం అంతా సిద్ధంగా ఉండాలని ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం గోదావరి ఉదయం 7 గంటలకు 24.05 అడుగుల ఎత్తులో ప్రవహించగా, ఉదయం 10 గంటలకు 26.07 అడుగుల ఎత్తులో ప్రవహించగా 11 గంటలకు 27.05 అడుగుల ఎత్తులో ప్రవహించింది. మధ్యాహ్నం 12 గంటలకు 28.10 అడుగుల ఎత్తులో 3,77,859 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో ప్రవహించగా మధ్యాహ్నం 1 గంటలకు 28.09 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటలకు 30 అడుగులకు చేరుకోగా, 3 గంటలకు 30.70 అడుగులకు చేరుకుని 4,62,610 అడుగుల నీటి ప్రవాహంతో ప్రవహించింది. సాయంత్రం 5 గంటలకు 32 అడుగులకు చేరుకుని క్రమక్రమంగా పెరుగుతుంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌ఘడ్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చర్ల మండలంలోని తాలిపేరు, చింతవాగు రొటెంతవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో దిగువన ఉన్న తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టుకు చెందిన 25 గేట్లకు గాను 17 గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువన ఉన్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. తాలిపేరు వరద తాకిడి పెరగడంతో నీటి పారుదల శాఖ ఈఈ రాంప్రసాద్ డీఈ తిరుపతిలు ప్రాజెక్టు వద్ద ఉండి ఎప్పటికప్పుడు వరద ఉధృతిని అంచనా వేస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 39 వేల క్యూసెక్కులుగా ఉంది. వరద తారికి మరింత పెరిగితే అదనపు గేట్లను ఎత్తివేస్తామని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. గోదావరి ప్రవాహం తగ్గకుండా ఇలానే క్రమక్రమంగా పెరుగుతూ పోతే గురువారం ఉదయానికి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి వరద ప్రవహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఉధృతి మరింత పెరుగుతూ ఉండడంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా డా.ప్రియాంక అలా, ఎఎస్పీ పరితోష్‌పంకజ్‌లు పోలీసు, రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గోదావరి పరివాహక ప్రాంతాన్ని, వరద పరివాహక ప్రాంత ప్రజలు ఉండే పునరావాస కేంద్రాలను, స్లూయిజ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంలో కురుస్తున్న మురికి నీరు గోదావరిలో కలిసే ప్రాంతంలో ఏర్పాటు చేసిన స్లూయిస్‌లను పరిశీలించి ఎప్పటికప్పుడు స్లూయిస్‌ల వద్దకు చేరుకుంటున్న చెత్తను, ప్లాస్టిక్ కవర్‌లను తీసివేసి వరద నీరు నిలిచి పోకుండా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా స్లూయిస్‌లకు గోదావరి నుండి రిటర్న్ వాటర్ వచ్చే సమయంలో వెంటనే స్లూయిస్‌లను బంద్ చేసి గోదావరి వరద నీరు భద్రాచలం పట్టణంలోని ప్రవేశించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ ఈఈను ఆదేశించారు. అనంతరం గోదావరి కరకట్ట ప్రాంతాన్ని, గోదావరి నది ప్రవాహాన్ని పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వరదల నుండి ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉండాలని సూచించారు. కరకట్ట ప్రాంతాన్ని, గోదావరి నది ప్రవాహాన్ని పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వరదల నుండి ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉండాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాల్లో, త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య సేవలు అందించాలని చెప్పారు. రానున్న మూడు రోజుల పాటు విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంట్లో నుండి బయటకు రావద్దని సూచించారు. అత్యవసర ఏవల దృష్ట్యా సిబ్బందికి అన్ని రకాల సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుతన యంత్రాంగం కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని, అత్యవసర సేవలకు కొరకు కలెక్టర్ కార్యాలయంలో 08744 -241950, వాట్సాప్ నెంబర్ 9392919743, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో 9392919750,భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో 08743 -232444,వాట్సాప్ నెంబర్ 7981219495 ఏర్పాటు చేసి కంట్రోల్ రూం నెంబర్‌లు 24 గంటలు పనిచేస్తాయని ఫోన్ చేసి కానీ, వాట్సాప్ నెంబర్‌లకు మెసేజ్, వీడియో ద్వారా కానీ సమస్యను తెలియజేయాలని తెలిపారు. అత్యవసర సేవలందించేందుకు అంబులెన్స్‌లు, మందులు, ఆర్‌బీఎస్‌కే వాహనాలు అందుబాటులో ఉంచాలని తెప్పారు. ప్రసవాల తేదీలు సమీంలో ఉన్న గర్భిణీలను గుర్తించి ఆసుపత్రుల్లో చేర్పించాలని అన్నారు. అత్యవసర సేవలను ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. పట్టణంలో చేరిన వరద నీటిని తొలగించేందుకు 500 హార్స్ పవర్ కలిగిన విద్యుత్ మోటర్‌లను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలకు కేటీపీఎస్, సింగరేణి, బీపీఎల్ తదితర కర్మాగారాల రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అదేవిధంగా దుమ్ముగూడెం, చర్ల మండలాల గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీవో రమాకాంత్, ఆర్ అండ్ బీ ఈఈ బీమ్లా, జిల్లా వైద్యాధికారి డా.శిరీష, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.రవిబాబు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, పశు సంవర్ధక శాఖ డీడీ పురంధర్, ముంపు మండలాల తహసీల్దార్‌లు ఉన్నారు.

**-భయం గుప్పిట్లో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు**

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల వలన క్రమక్రమంగా గోదావరి పెరుగుతున్న కారణంగా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత ఏడాది గోదావరి భీభత్సానికి సరిగ్గా కోలుకోలేకపోయిన ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. స్లూయిస్‌ల కారణంగా వరద నీరుగా నేరుగా ఇండ్లలోకి చేరడంతో ఇండ్లలోకి విషసర్పాలు, క్రిమి కీటకాలు చేరుతుంటాయని, గతేడాది గోదావరి వరదల్లో చాలా ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనివిని ఎరుగని రీతిలో గతేడాది గోదావరి వరదలు వచ్చినా కానీ నేటికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి పూనుకోలేదని, ఏదో అలంకార ప్రాయంగా ముఖ్యమంత్రి వచ్చి బూటకపు హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టాడు తప్పా .. గోదావరి వరదల అనంతరం భద్రాచలం వైపు కన్నెత్తి చూడలేదని వామపక్షాలు, ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సారి గోదావరి వరదల్లో ఎవరికి ఏ హాని జరిగినా దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాయి.

## మెట్టపంటల రైతులకు ఉపశమనం

(మొదటి పేజీ తరువాయి..)

పంట సాగు ఆలస్యమవుతుందని ఆవేదనకు గురయ్యారు. వర్షాలు కురుస్తాయా లేదా అనే సందేహం కూడా రైతులను వెంటాడింది. ఏది ఏమైనప్పటికీ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ భూముల్లో తేమ శాతం పెరిగింది. దుక్కులు దున్ని కరిగట్టు చేసి నాట్లు వేసుకునే అవకాశం కలిగింది. నారుమళ్ల 15 రోజుల క్రితమే సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో దుక్కులు దున్ని కరిగట్టు చేసే లోపు నార్లు చేతికొస్తాయి. వెంటనే నాట్లు వేయడానికి రైతులు సమాయాత్తం అవుతున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ వానాకాలం వరి పంటపై ఆశలు వదులుకున్న రైతుల్లో తిరిగి ఆశలు చిగురిస్తున్నాయి. వరుణ దేవుడు కరుణించాలని జలాభిషేకాలు కూడా చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. రైతుబంధు పథకం రైతుల ఖాతాల్లో జమ అయింది. విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నారు. వారం రోజుల్లో నాట్లు వేయడం ప్రారంభించి నిర్దేశించిన ఎకరాలు సాగు చేయనున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం సుమారు 517 అడుగులకు చేరినట్లు సమాచారం. పై నుండి వచ్చే వరద సాగర్ ప్రాజెక్టులోకి చేరడంతో నీటి మట్టం పెరుగుతుంది. దీంతో ఎడమ కాలువ కింద కూడా వరి నాట్లు వేసే కార్యక్రమానికి రైతులు సమాయాత్తం అవుతున్నారు. ఇంతకు ముందు వ్యవసాయ బోర్లు, బావుల కింద నాట్లు వేశారు. బోర్లు, బావులు లేని రైతులు వర్షాలకై ఎదురు చూస్తున్నారు. ఎడమ కాలువ నీరు విడుదల చేస్తే పూర్తి స్థాయిలో నాట్లు వేసి వానాకాలం పంట ఆశించిన స్థాయిలో దిగుబడి పొందేలా రైతులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గత ఏడాది వానాకాలం, యాసంగి సీజన్‌లలో అదునులో వరి నాట్లు వేశారు. అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఈ ఏడాది కూడా అదునులో సాగు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు దిగాలు చెందారు. వేరుశెనగ, కంది, పత్తి తదితర మెట్ట పంటలను రైతులు సాగు చేశారు.మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో వర్షపాతం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెద్దగా విద్యుత్ సమస్య కూడా లేకుండా పోతుంది. వర్షాలకు రహదారులన్నీ చిత్తడిమయంగా మారాయి.గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదతో నిండిపోయాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంది. గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉండడంతో నిల్వ ఉన్న నీటిని తొలగించే నాథుడే కరువయ్యారు. మురుగు కాలువల్లో వర్షపు నీరు ప్రవహిస్తుంది. చెత్త చెదారం పేరుకుపోయి వర్షపు నీరు మురుగు కాలువల నుండి రహదారులపై ప్రవహిస్తుంది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లబడి జనం ఊపిరి పీల్చుకున్నారు. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన జనానికి వర్షాలు ఉపశమనం కలిగించాయి.

## అతిథి అధ్యాపకుల నియామాకానికి దరఖాస్తుల స్వీకరణ

*హాలియా, ప్రభాతవార్త. జూలై 19:*

హాలియా మున్సిపాలిటీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల నియామాకానికి ధరఖాస్తులను ఈనెల 22వ తేదీ వరకు స్వీకరిసుతన్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ వరంగి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళా శాలలో తెలుగు-1, ఇంగ్లీషు-1, కామర్స్-1, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్-1, పొలిటికల్ సైన్స్-1, బోటనీ-1, జువాలజీ-1, సబ్జెకుట నియామారినిక పీహెచ్‌డీ, నీట్, సెట్ గల వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధింత సబ్జెక్టులలో పీజీ నందు 55 శాతం ఉత్తీర్ణత అయి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం ఉత్తీర్ణత ఉండాలని ఇంటర్వ్యూ తేదీ తరువాత తెలియజేయనున్నట్లు మిగితా వివరాలకు 9440208972 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## పీఆర్‌సీ ప్రకటించి, సీపీఎస్ విధానం రద్దు చేయాలిః యూఎస్‌పీసీ

*హాలియా, ప్రభాతవార్త. జూలై 19:*

పీఆర్‌సీ ప్రకటించి, సీపీఎస్ విధానం రద్దు చేయాలని, టీచర్ల బదిలీలు, పదోన్నతలు చేపట్టాలని యూఎస్‌పీసీ జిల్లా ప్రధాన పెరుమాళ్ల వెంకటేశం డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలో హాలియా డివిజన్ అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండో పీఆర్‌సీని ప్రకటించాలని, జులై 1 నుండి మధ్యంత భృతి విడుదల చేయాలని, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ, ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారాన్ని జాప్యం చేస్తుందని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని దానివల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడదన్నారు. కార్య క్రమంలో యూఎస్‌పీసీ నాయకులు వడిత్య రాజు, కొడుమూరి వెంకట్ రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, చెన్ను వెంకట్‌రెడ్డి, సలిగంటి ప్రతాప్, ఈగల లింగయ్య, మన్నెం వెంకటేశ్వర్లు, ఎరనాగుల సైదులు, చింతపల్లి రవి, కట్టెబోయిన సైదులు, కృష్ణ, నాగేశ్వర్, మద్దెల ప్రసాద్, వీరాసింగ్, ప్రశాంత్‌కుమార్, మోతీలాల్, కృష్ణ, రామకృష్ణారెడ్డి, జానీమియా, మహేష్, అక్కయ్యబాబు, అనుముల, పెద్దవూర, తిరుమలగిరి(సాగర్) ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. జూలై 19:*

ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం సేవలను అందరూ వినియోగించుకోవాలని హాలియా ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ రాంబాబు అన్నారు. బుధవారం హాలియాలో నరేష్ కంప్యూటర్స్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ ఈ సేవ కేంద్రంలో నగదు డిపాజిట్ ఉపసంహరణ సేవలతో పాటుప కెవైసీ సౌకర్యం, బీమా సేవలు, పాస్‌బుక్ ప్రింటింగ్ కూడా అందుబాటులో ఉంటాయని నూతన ఖాతాలు కూడా తెలరవ బడుతుండని ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించో కవాలని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఎస్‌బీఐ ఎఫ్ఐ మేనేజర్ శ్రీకాంత్, పే పాయింట్ అధికారి కంకు నరేష్, నరేష్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్, సేవా కేంద్రం నిర్వాహకుడు అదిత్య స్టాఫ్ మల్లీఖార్జున్, మహేశ్వరీ, మురళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.సాగర్

వైరా,జులై19,(ప్రభాతవార్త):

వైరా సిఐగా ఎన్.సాగర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పనిచేసిన సిఐ సురేష్ బదిలీ కావడంతో నూతన సిఐగా ఎన్.సాగర్‌ని నియమించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన సాగర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రజలు సమస్యలు పట్ల నేరుగా నన్ను కలిసి సమస్యలు వివరించడం జరిగిందని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోను ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకు వైరా ఎస్సై మేడా ప్రసాద్, కొణిజర్ల ఎస్సై శంకర్ పూలమొక్కని అందజేశారు.







# నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షాక్‌కు గురై పాడి గేదె మృతి

తల్లాడ, జులై 19, (ప్రభాతవార్త



విద్యుత్‌షాక్‌కు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన బుధవారం తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కేశవాపురం గ్రామానికి చెందిన బాధిత రైతు అమరం లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పినపాక గ్రామ సమీపంలో ఉన్న నీటిలో విద్యుత్ లైన్ తగిలి తనకు చెందిన పాడి గేదె ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు వాపోయాడు. సుమారు రూ. 70 వేలు విలువ చేసే పాడి గేదె మృతిచెందడంతో బాధిత రైతు విషాదం వ్యక్తం చేశారు.

## కల్లూరులో పిచ్చికుక్క స్వైర విహారం 12 మందికి గాయాలు

కల్లూరు, జులై 19, (ప్రభాతవార్త



కల్లూరులో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. 12 మందిని గాయపరిచింది. 7 గురు బాధితులు కల్లూరు ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి వ్యాక్సీన్ వేయించుకున్నారు. మిగతా వారు కూడా 48 గంటల్లోపు వ్యాక్సీన్ వేయించుకోవాలని వైద్యులు నవ్యకాంత్ సూచించారు. కుక్క కరిచినచో 48 గంటల్లోపు వ్యాక్సీన్ వేయించుకోవాలని లేనిచో ఆలస్యం అయితే దానికి మందులేదని వైద్యులు తెలిపారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన లయన్ నంబూరు



వైరా,జులై19,(ప్రభాతవార్త):

లయన్ విడిజి2 నంబూరు మధుసూదన్‌రావు సూర్యాపేటలో లయన్ ఐ హాస్పిటల్ కమర్షియల్ కాంప్లెక్స్ ప్రారంభోత్స వం సందర్భంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి కల్పించేలా లయన్స్ సేవలు



వైరా,జులై19,(ప్రభాతవార్త):

మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో కుట్టుమిషన్‌లు లయన్స్ క్లబ్ వైరా ఆధ్వర్యంలో ఇస్తున్నామని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధు తెలిపారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరిగిన కుట్టుమిషన్‌ల పంపిణీ మాట్లాడారు. మహిళలు కుట్టుమిషన్‌లు పొందిన వారు జీవనోపాధికి వినియోగించు కుంటూ ఇతరులకు సహాయ సహకారాలు అందించే విధంగా వారు పని చేయాలన్నారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో వైరాకు చెందిన ఇద్దరు మహిళలకు కుట్టుమిషన్‌లు దాతల నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన్ లగడపాటి ప్రభాకర్, గాట్ వైస్ కోఆర్డినేటర్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు, నూకల ప్రసాదరావు, నూకల వాసు, రాయపూడి వెంకటేష్, కొణతాలపల్లి సుబ్బారావు, మిట్టపల్లి వెంకటరమణ, ఏపూరి రాజారావు, శ్రావణి, సరిత పాల్గొన్నారు.

## సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



కోదాడ రూరల్, జులై 19 (ప్రభాతవార్త

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాపు గల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గోదాం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత సహకార సంఘాలను చైతన్యపరచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగు మందులు అందజేయడమే కాకుండా రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కవితరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీని వాస్, సొసైటీ అధ్యక్షుడు నంబూరి సూర్యం, ఎడిఎ వాసు, మాజీ సర్పంచ్ సతీష్, మల్లెల పుల్లయ్య, ఉన్నం హనుమంతరావు, గ్రామశాఖ అధ్యక్షుడు పాపారావు, కొండ సైదులు, పాపారావు, రాజు, జిల్లా బోసు, వెంకటేశ్వర్లు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడితో సౌకర్యాల కల్పన

నడిగూడెం, జులై 19 (ప్రభాతవార్త

మన ఊరు - మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించినట్లు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని రత్నవరం పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ. 37 లక్షలు కేటాయించారు. బృందావనపురం గ్రామంలో రూ. 15 లక్షలతో పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌళిక సదుపాయాలు కల్పించగా బుధవారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని, తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి మన ఊరు - మన బడిని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారు న్నారు. ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, పుట్టా రమేష్, దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంఈవో సలీం షరీఫ్, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, బెల్లంకొండ హనుమయ్య, ఎంపిటిసి గోలి సునీత, బిఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## లయన్ ఇన్‌స్పైర్ అవార్డు అందుకున్న లయన్ శ్యామ్‌బాబు




వైరా,జులై19,(ప్రభాతవార్త):

లయన్ ఇన్‌స్పైర్ అవార్డులు పంపిణీ సందర్భంగా వైరా లయన్ ఐకేర్ కంటి వైద్యనిపుణులు లయన్ జిఎంటి కోఆర్డినేటర్ ఎంజేఎఫ్ పుంద్రు శ్యామ్‌బాబు ఇన్‌స్పైర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లయన్ సభ్యులు ఐ కేర్ సిబ్బంది, పుంద్రు శ్యామ్‌బాబును అభినందించారు.

## 14వ రోజుకు చేరిన కార్మికుల ఆందోళన

తల్లాడ, జులై 19, (ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పట్టించుకోవపోవటాన్ని నిరసిస్తూ గత 14 రోజుల నుండి సమ్మె చేయడంతో మండలంలో పారిశుద్ధ్య కార్యక్రమాల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం ఓ వైపు కార్మికుల సమస్యలు న్యాయమైనవేనని, సమస్యలు పరిష్కరిస్తామని చెబుతూనే 14 రోజుల నుండి సమ్మె చేస్తున్నా నిర్లక్ష్య వైఖరి అవలంభించడంతో కార్మికులు బిక్షాటన చేస్తూ రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. వారికి దాతలు గత నాలుగు రోజుల నుండి మధ్యాహ్న సమయంలో అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంగసాని శ్రీహరి, దురిశెట్టి కృష్ణ, డి. కృష్ణారెడ్డి, టి. వేలాద్రి, ముచ్చింతల ఎల్లయ్య, రామకృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దమ్మపేట, జులై 19 (ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం ఉదయం మండలంలో చోటు చేసుకుంది. దమ్మపేటలోని అర్బన్ కాలనీకి చెందిన తెల్లా సురేష్(32) తన పిల్లలను పాఠశాలలో దింపి తిరిగి ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న డివిఎ స్కూల్‌కు చెందిన బస్‌ను ఢీ కొనడంతో సురేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అధిక రక్తస్రావం కావడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## పురుగుమందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

దమ్మపేట, జులై 19 (ప్రభాతవార్త:

పురుగుమందు సేవించి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామానికి చెందిన వల్లెపు కేశవరావు కుటుంబ కలహాల నేపధ్యంలో పురుగుమందు సేవించి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు సత్తుపల్లి ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్ళగా చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.




# జాతీయ నులిపురుగుల నిర్మూలనపై ర్యాలీ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బుధవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.బాలాజీనాయక్, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డిల ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పిల్లల్లో పౌష్టికాహార లోపం, కడుపునొప్పి, రక్తహీనతతో బాధపడుతూ ఉంటారని, అటువంటి పిల్లల్లో నట్టలు, ఏలిక పాములు, నులిపురుగులు ఉంటాయని, వాటి నిర్మూలన కోసం నేషనల్ డివార్మింగ్ డే జూలై 20వ తేదీన ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలలోని అన్ని



పాఠశాలల్లో, అన్ని కళాశాలల్లో ఆల్‌బెండజోల్ 400 ఎం.జి మాత్రలను ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

### -పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి మునిగేల శివప్రశాంత్ డిమాండ్

చర్ల ప్రభాతవార్త



చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యు జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి మునిగేల శివప్రశాంత్ పాల్గొని, మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఏజెన్సీలో ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసుకుని చర్ల నుండి భద్రాచలం వెళ్లి చదువుకోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, చర్ల మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తామని అనేక సందర్భాల్లో చెప్పారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలుకి నోచుకోలేదు విద్యారంగాన్ని బీఆర్ఎస్ గవర్నమెంట్ పట్టించుకోకుండా ఇష్టరాజ్యంగా చేస్తుందని, ప్రభుత్వ జూనియర్ కలాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలని అధికారులున్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం పథకానికై పోరాడుదాం, సమస్య పరిష్కారం చేయకపోతే విద్యార్థుల ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, ప్రదీప్, శ్రీకాంత్, ప్రవళిక, రమేషన తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ మేనేజర్ శ్రీనివాస్ సేవలు మరువలేనివి

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ డిసిసిబి మేనేజర్ కె.శ్రీనివాస్ రైతులకు ఎనలేని సేవలు చేసి సాధారణ బదిలీపై వేంసూరు మండలం డిసిసిబి మర్లపాడు బ్రాంచ్‌నకు వెళ్ళుతున్న సందర్భంగా పీఏసీఎస్ బూర్గంపహాడ్ కార్యాలయములో సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో డీసీసీబీ పాల్వంచ బ్రాంచ్ నుండి బదిలీపై బూర్గంపహాడ్ డీసీసీబీ బ్రాంచ్‌నకు వచ్చిన ఎస్.వసుమతి, పీఏసీఎస్ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, సంఘ సీసీఓ బీవీ ప్రసాద్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిరంతర ఉచిత విద్యుత్

రఘునాథపల్లి, జూలై 19 (ప్రభాతవార్త :

రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రోజు నిరంతరంగా ఉచిత విద్యుత్ ఇస్తుండగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మాత్రం మూడుగంటలే ఇస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని కోమల్ల రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 60ఏళ్ల కాంగ్రెస్ హయంలో రైతులు పట్టించుకోవడం లేదని మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంతిరెడ్డిపై ఎమ్మెల్యే రాజయ్య మండిపడ్డారు. రైతుల సంక్షేమం కోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శవంతంగా నిలిచారన్నారు. రైతులకు రైతుబీమా ఎరువుల సబ్సిడీ పంటనష్టం పరిహారం రైతులు పండించిన పంటకు మద్దతు రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, జడ్పీటీసీ బొల్లం అజయ్, కోమల గ్రామసర్పంచ్ బొల్లపల్లి మంజుల మధుసూదన్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, చీమలపాటి రవీందరన్, మద్దపల్లి సునీత, రమ్య,తిప్పారపు మమత, అశోక్, బాలరాజు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### -ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్

ఆళ్లపల్లి, (ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షులు నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ కార్మికుల సమ్మె పిలుపులో భాగంగా ఆళ్ళపల్లి మండల కేంద్రంలో బుధవారం పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు మద్దతు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికులకు పని ఎక్కువ జీతం తక్కువ ఇస్తున్నారని, వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మరణించిన కార్మికులకు ఆ కుటుంబానికి రూ.10లక్షలు ప్రభుత్వం చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ జనరల్ సెక్రటరి మొహమ్మద్ యూసఫ్, ఏఐటీయూసీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ సలహాదారి జేఏసీ జిల్లా కమిటీ మెంబర్ కిషోర్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, కో.ఆప్షన్ నెంబర్ మాజీ ఎంపీటీసీ కొమురం హనుమంతు, మండల పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెపై ప్రభుత్వం అబద్ధాల ప్రచారాన్ని ఆపాలి

### -గ్రామపంచాయతీ కార్మికుల రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల డిమాండ్

చర్ల ప్రభాతవార్త:




గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలను అర్ధసత్యాలను ప్రచారం చేస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి పేర్కొన్నారు. పంచాయతీ కార్మికులకు దేశంలోనే అత్యధిక వేతనాలు ఇస్తున్నట్లుగా మంత్రులు ఎర్రబల్లి దయాకర్‌రావు, టి.హరీష్‌రావులు ప్రకటించడం పచ్చి అబద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ కంటే కేరళ, కర్ణాటక అనేక రాష్ట్రాల్లో పంచాయతీ కార్మికులకు వేతనాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. సమ్మె డిమాండ్లను పరిష్కారం చేయకుండా సమ్మె పట్ల అబద్దాలను ప్రచారం చేసి ప్రజలు తప్పుదు సంకేతాలు ఇవ్వటం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇస్తున్న నేపథ్యంలో సమ్మెను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్, జిల్లా కమిటీ సభ్యులు రాపాకుల శ్రీనివాస్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథ మండల కార్యదర్శి కొండ చరణ్, సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జూలై 21వ తేదీన సమ్మె డిమాండ్లన పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఉందని, దాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కోటి కార్మికులను పెట్టి సమ్మెను ఇచ్చిందని చేస్తే అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ సెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించగా, నాయకులు విజయ్, సిపిఎం నాయకులు టి.కృష్ణ, బందెల చంటి, ఎమ్మెల్ ప్రజాపందా నాయకులు శివ ప్రశాంత్, కంటి భాను ప్రకాష్, సిఐటియు నాయకులు ప్రసాద్, సంతోష్, అమ్మ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## - అవగాహన సదస్సులో సహాయ ఎక్సైజ్ కమీషనర్ గణేష్

మధిర,జూలై19(ప్రభాతవార్త)



ప్రజలు ప్రత్యేకించి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఖమ్మం ఎక్సైజ్‌శాఖ సహాయకమీషనర్ గణేష్ అన్నారు. బుధవారం మధిరలోని చేయూత మత్తుపదార్థాల నిరోధక కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. నిషేధిత గుట్కా,గంజాయి.ఇతర మత్తుపదార్థాలను తీసుకోవడం ద్వారా తాత్కాలికంగా మత్తుతో కూడిన సంతోషాన్ని ఇచ్చినప్పటికీ ఆరోగ్యాన్ని హరించడంతో పాటు ప్రాణాపాయపరిస్థితికి చేరువచేస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రాశ్చాత్య నాగరిత ప్రభావం యువతపై ఎక్కువగా ఉన్నదని, మత్తు పదార్థాలను సేవించడం ప్యాషన్‌గా మార్చుకున్న యువకులు అనేకరకాలుగా అసాంఘీకకార్యకలాపాల వైపుకు వెళ్తున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేసారు. యువతపై సమాజాన్ని సమూలంగా మార్చుచేసే శక్తి ఉన్నదన్న ఆయన సహజహేతువుగా ఉన్న మత్తుపదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించే బాధ్యతలో కీలకంగా మారాల్సిన అవసరం ఉన్నదన్నారు. అలాగే ఇప్పటికే వీటి ప్రభావానికి లోనై అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగాప్రభుత్వం చేయూత లాంటి సంస్థల ద్వారా వారిని తిరిగి సాధారణజీవితంలోకి తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాయన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖ, పోలీస్‌శాఖల ద్వారా చేపడుతున్న చర్యలకు వాటి అమ్మకాలు,సేవనం వంటి వారి సమాచారాన్ని అందించాలని కోరారు. అలాగే అమ్మకాలు,వీటిని ఉపయోగించే వారిపై పిడియాక్ట్ చట్టాన్ని ఉపయోగించి చట్టపరిధిలో కఠినంగా శిక్షించడంతో పాటు జిల్లా బహిష్కరణను చేసే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మధిర ఎక్సైజ్ శాఖ సిఐ ప్రసాద్,ఎస్సైలు శార్వాణి,చంద్రశేఖర్,సిసిలు ముస్తఫా,గోపయ్య,చేయూత సంస్థ నిర్వాహకులు గోపాల్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి భూమిపూజ

## -రూ.2.60కోట్ల అంచనాతో పనులు

## చైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్

మధిర,జూలై19(ప్రభాతవార్త)



మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో రూ. 2.60కోట్ల అంచనాతో నూతనంగా చేపట్టనున్న అంబేద్కర్ ఆడిటోరియం భవన నిర్మాణానికి బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్ భూమిపూజ చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి గాను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా నిధులు రూ.30కోట్లు మంజూరు చేయడం ద్వారా ప్రతివార్డులో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతున్నదన్నారు. తమ పరిధిలో ప్రస్తుత పాలకమండలి పదవీకాలంలో మధిర మున్సిపాలిటీ పై ప్రత్యేకదృష్టి సారించి అడిగి అన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించడంతో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ఎంపి నామానాగేశ్వరరావు,జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్‌ల సహాయసహకారాలు మరువలేనివన్నారు. ఇప్పటివరకు సుమారు రూ.100కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం కొన్ని పూర్తికాగా, మరికొన్ని కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం హాయాంలోనే మధిర మున్సిపాలిటీ స్వచ్ఛతా చర్యలతో పాటు మౌళికవసతులను,పట్టణ సుందరీకరణను చేసుకోవడం గర్వంగా ఉన్నదన్నారు.ఈకార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి,కమీషనర్ అంబటిరమాదేవి, ఎఇ వై.నరేష్‌రెడ్డి, కౌన్సిలర్‌లు గద్దలమాధురి,వై.వి.అప్పారావు,బిక్కిఅనిత, సొసైటిచైర్మన్ బిక్కిప్రసాద్, బాణాల శంకరాచారి,అరిగెశ్రీను,రంగిశెట్టికోటేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించని ప్రభుత్వం

## -గ్రామాలలో పేరుకుపోతున్న చెత్త- పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో రోడ్లపైనే బురదనీరు

## -పంచాయితీ కార్మికుల సమ్మె ఇలానే జరిగితే గ్రామాలలో ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నట్లే

ముదిగొండ, జూలై 19, (ప్రభాతవార్త) :





రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె 14రోజులు పూర్తి అయిన ఇంతవరకు ప్రభుత్వం వారి సమ్మెను స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని సీపీఎం మండల అధ్యక్షులు బట్టు పురుషోత్తం అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కార్మికులను ఉద్యోగులను తెలంగాణ ప్రభుత్వం చాలా హీనంగా చూస్తుందని వారు అన్నారు. పంచాయితీ కార్మికులు లేకపోవడంతో గ్రామాలలో పారిశుద్ధ్యం లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, వర్షాకాలం కావడంతో మురికి నీరు రోడ్లపైనే ఉండటం వలన దోమల బెడద ఎక్కువై సీజనల్ వ్యాధులకు గ్రామస్తులు గురవకముందే పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశుద్ధ్య కార్మికులు కోవిడ్ టైంలో వారి ప్రాణాలను పణంగా పెట్టి చేసినటువంటి సేవలను ప్రభుత్వం గుర్తు చేసుకొని వారితో చర్చలు జరపాలని వ్యవసాయ కార్మిక శాఖ సంఘం అధ్యక్షులు మందారపు వెంకన్న అన్నారు. ఐటీవల కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాదలలో ప్రతిభ కనపరచిన గ్రామ పంచాయితీలకు అవార్డులు అందజేసిన విషయం విధితమే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో తెలంగాణకు ఎక్కువ అవార్డులు రావడానికి పార్శిత కార్మికుల పనితీరు ప్రధాన కారణమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని జిల్లా ఐద్వా నాయకురాలు రమ్య అన్నారు. ఏ రంగంలో పనిచేసే కార్మికులకు రాత్రి, పగలు అనే తేడా లేకుండా సీజన్‌ను బట్టి గ్రామ అభివృద్ధి ప్రజల ఆరోగ్యంగా ఉండడానికి అహర్నిశలు సేవలు అందిస్తూ ఉంటారు. వారి శ్రమను గుర్తించి వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం కోరడం తప్పేముందని జనసేన మండల అధ్యక్షులు జొన్నలగడ్డ భద్ర అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని గ్రామాల అభివృద్ధికి ప్రధాన పాత్ర పోషించే గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించి శ్రమకు తగ్గ ప్రతిఫలం ఇవ్వాలని మండల సర్పంచుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జనసేన మండల వీరమహిళా అధ్యక్షురాలిగా శ్రీదేవి

ఎర్రుపాలెం (ప్రభాతవార్త):



జనసేనా మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జనసేన ఎర్రుపాలెం మండల వీర మహిళా అధ్యక్షురాలుగా వై.శ్రీదేవి ఎన్నుకోవడం జరిగింది. ఎర్రుపాలెం టౌన్ జనసేన కమిటీ సభ్యులు అధ్యక్షులుగా శీలాశెట్టి శివశంకర్, ఉపాధ్యాక్షులుగా వై.సాయివినయ్, ప్రధాన కార్యదర్శిగా పి.రఘురామ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, మండల సెక్రటరీ ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి ఎం.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీటిలోనే పాఠశాలకు విద్యార్థులు

## -కన్నెత్తి చూడని ఆర్ అండ్ బి అధికారులు





బోనకల్ (ప్రభాతవార్త):

మండల పరిధిలో తోటికుంట్ల, ప్రొద్దుటూరు, లక్ష్మీపురం నుండి మండల కేంద్రానికి వెళ్ళే నిత్యం రద్దీగా ఉండే గోవిందాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాల ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి అది తరుచుగా కురుస్తున్న వర్షాలతో గుంతలతో వర్షపు నీరు నిలిచి, పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తుంది. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఈ గుంతలో నుంచి నడిచి పాఠశాలకు రావటానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కొన్నిసార్లు జారి అందులో పడటం వలన పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ దుస్తులు బురదమయం అవుతున్నాయి. అంతేకాకుండా వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలు వర్షం వచ్చిన ప్రతిసారి ఈ గుంతల నీటిలో నుంచి ప్రయాణించడం వలన ప్రమాదాలకు గురవుతున్నారు. కనుక ఆర్ అండ్ బి వారి వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమ్మినేని బాబు మాట్లాడుతూ.. రామాపురం గార్లపాడు, లక్ష్మీపురం, గోవిందపురం గ్రామాలకు కేంద్ర బిందువుగా ఉన్న జడ్పీఎస్ఎస్ గోవిందాపురం. ఈ పాఠశాల ముందు మురుగు నీరు నిలవడం చాలా బాధాకరంగా ఉందని, గతంలో కంకర పొడితో మరమ్మతులు చేయించిన, వర్షాల వల్ల వాహనాల తాకిడి వల్ల కొట్టుకుపోయి మళ్లీ గుంటలు ఏర్పడ్డాయని, ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోలేదని, నిద్ర వీడి మరమ్మతులు చేయించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎంసి చైర్మన్ కారంగుల లక్ష్మణ్ మాట్లాడుతూ.. పాఠశాల ముందు మురుగునీరు గుంటల వలన పాఠశాల విద్యార్థులు రోగాల బారిన పడతారేమో అని విద్యార్థిని తల్లిదండ్రులు తమకు ఫోన్ చేసి మాట్లాడారని, అంతేకాకుండా ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించాలని తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారని ఆయన తెలియపరిచారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే మరమ్మతులు చేయాలని వారు కోరారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లకు అవగాహన

ముదిగొండ, జూలై 19, (ప్రభాతవార్త) :



రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఓటర్ల జాబితా గురించి ముదిగొండ మండల తహశీల్దార్ జి శిరీష బూత్ లెవెల్ ఆఫీసర్లకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా పారదర్శంగా ఉండేలా గ్రామాలలో చూడాలని మరణించిన వారి ఓట్లు తొలగించడంతో పాటు మండలం లోకి వచ్చినటువంటి ఓటర్లు, మండలం నుంచి అడ్రస్ మార్చు కొని పోయినటువంటి ఓటర్ల జాబితాలను గుర్తించి వాటిని క్షణ్ణంగా పరిశీలించాలని బీఎల్‌వో లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నయాబ్, తహశీల్దార్ దేవిడ్, కరుణాకర్, ఆర్ఐలు ఉషరాణి, వహిదా పాల్గొన్నారు.




# జిల్లాను హెల్త్ ఎమెర్జెన్సీగా ప్రకటించాలి

## - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*కొత్తగూడెం, జూలై 19 - ప్రభాతవార్త:* జిల్లాలో విషజ్వరాలు మలేరియా, డెంగ్యూ ప్రబలే అవకాశం ఉన్నందున తక్షణమే జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటిటికీ బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 4వ వార్డు పాత కొత్తగూడెంలో పర్యటించారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో డెంగ్యూ, విషజ్వరాలు ప్రబలుతున్నా వైద్యారోగ్యశాఖలో ముందస్తు చర్యలు తీసుకోవాలని, అధికారుల్లో చలనం లేదని, సీజనల్ వ్యాధులు విస్తృతంగా వ్యాప్తి చెంది, తీరా పేదల ప్రాణాలు పోయాక స్పందిస్తున్నారని విమర్శించారు. సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య పనులు చేపట్టాల్సిన పంచాయతీ అధికారులు నిధులు




లేకపోవడంతో ఎలాంటి పనులు చేయలేక పోతున్నారన్నారు. దానికి తోడు పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని, వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో విషజ్వరాలు విస్తృంగా వ్యాప్తి చెందుతాయని, తక్షణమే అధికారులు స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గంధం మల్లికార్జున్‌రావు, కోటి, వంగా రవిశంకర్, పాల్గొన్నారు.

## పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్

*పాల్వంచ, జూలై 19 - ప్రభాతవార్త:*



మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఏడు సంవత్సరాల ఉంచి పాఠశాలలను దత్తత తీసుకొని పిల్లలకు కావాల్సిన మెటీరియల్ అందిస్తూ ప్రైవేట్ స్కూల్ ధీటుగా చదువు ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత నెలలో గురుకుల పాఠశాలలో పరీక్ష రాసిన నాల్గవ తరగతి విద్యార్థులు తొమ్మిది మంది పిల్లలు ఉత్తీర్ణులైనందున వారిని అభినందించారు. రాజశేఖర్, హెచ్ఎం యాదగిరి, అరుణ, అనురాధ, ఉప సర్పంచ్ వెంకట నరసింహా, కోలేటి ఆదిలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



*కొత్తగూడెం, జూలై 19 - ప్రభాతవార్త:* మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన 60 మంది కల్యాణలక్ష్మి లబ్దిదారులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, తహసీల్దార్ శర్మ, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఆర్డీవోగా శిరీష

*కొత్తగూడెం, జూలై 19 - ప్రభాతవార్త:* కొత్తగూడెం ఆర్డీవోగా శిరీషను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఆర్డీవోగా పనిచేస్తున్న స్వర్ణలతను ఖమ్మం ఆర్డీవోగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా కొత్తగూడెం ఆర్డీవోగా స్వర్ణలత పనిచేస్తున్నారు. ఇటీవల ఆమె డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు.

## నిలిచిన బొగ్గు ఉత్పత్తి

*కొత్తగూడెం, జూలై 19 - ప్రభాతవార్త:* వాయువ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా సింగరేణిపై వర్షం ప్రభావం భారీగా పడింది. బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. 1500 నుంచి 2 వేల టన్నుల వరకు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. అధికారులు ఓసీ క్వారీల్లో చేరిన వర్షపు నీటిని బయటికి తోడేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

## కాంగ్రెస్ విధానంపై గ్రామాల్లోని రైతుల్లో చర్చజరగాలి

### -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*చిల్పూర్, జూలై 19 ప్రభాతవార్త :*



రైతన్నలకు మూడుగంటల విద్యుత్‌చాలన్న కాంగ్రెస్ విధానంపై రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో రైతుచర్చ జరగాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలోని రైతువేదికనందు నిర్వహించిన రైతుసమావేశంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాటాల్డఆరు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సమావేశంలో మూడుగంటల కరెంటువద్దు నేడు కేసీఆర్ ఇస్తున్న 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌నే కొనసాగించాలని రైతులతో తీర్మానం చేయించి ఆమోదించారు. రైతన్నలకు మూడుగంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానంపై రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో రైతుల్లో చర్చజరగాలని, ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని, కాంగ్రెస్ కరెంటు కుట్రలపై ప్రతీ గ్రామంలో చర్చ జరగాలన్నారు. కాంగ్రెస్‌పార్టీకి కరెంట్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డితో సహా బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజకవర్గ నాయకులు ఆకులకుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకటి రవీందర్, జనగాం యాదగిరి, భూక్యరమేష్‌నాయక్, రంజిత్‌రెడ్డి, రమేష్‌నాయక్, రాజన్‌బాబు, రంగుహరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీకెమెరాల ఏర్పాటుకు చుక్కా రామయ్య ఫౌండేషన్ విరాళం

*పాలకుర్తి, జూలై 19 ప్రభాతవార్త :* మండలంలోని గూడూరు గ్రామంలో సీసీకెమెరాల ఏర్పాటుకు డా.చుక్కారామయ్య ఫౌండేషన్ విరాళంగా రూ.1.50లక్షలు గ్రామసర్పంచ్ కొమురయ్యకు బుధవారం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన అన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు 1.50లక్షలు ఫౌండేషన్ వారు అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, సభ్యులు రాములు, సోమయ్య, రామస్వామి, అనుముల మహేందర్, ప్రేమ్‌కుమార్, బెల్లి సంపత్, కొండపర్తి విష్ణు, పులి కొమురెల్లి, పంచాయతీ కార్యదర్శి లింగయ్య, మాచర్ల రాధిక, అనిల్‌కుమార్, సోమనాథం పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరుకున్న జీపీ కార్మికుల సమ్మె

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 19 ప్రభాతవార్త :*



రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు వర్షం పడుతున్న లెక్కచేయకుండా తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలంటూ సమ్మెను కొనసాగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమకు కనీస వేతనం 19వేలు అమలు చేయాలని కోరారు. మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలని, పీఎస్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా పదిలక్షలు ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమ్మెలో జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు భాస్కర్, మండల జేఏసీ అధ్యక్షులు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాథం, కొడెపాక శ్రీనివాస్, బోసు రాజేంద్రప్రసాద్, చంద్రమౌళి, కుంభంరాజు, వినయ్, మల్లేశ్, లక్ష్మి పాల్గొన్నారు.

## జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం

*పాలకుర్తి, జూలై 19 ప్రభాతవార్త :* జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకఉంటే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకురాలు అనంతోజు రక్షత అన్నారు. బుధవారం మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు సీఐటీయు ఆధ్వరయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని, కనీస వేతనం 26వేలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. కార్మికుల వేతనాలకు ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ నేతలను చర్చలకు పిలవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సుమ సత్యం, బాబు, కె.రమేష్, మహేష్, బాబు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

జూలూరుపాడు, జూలై 19 - ప్రభాతవార్త:



మండలంలోని పాపకొల్లు కాంప్లెక్స్ పరిధిలోని వెనుకతండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు వెనుకతండా హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న బి. నరసింహా, బాలకృష్ణ, వారి స్నేహితులు రాంబాబు, సింగరేణి అధికారి వీరంతా కలిసి నోట్ పుస్తకాలను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. స్కూల్ పిల్లలకు బెల్టు, షూస్, నోట్ పుస్తకాలను అందించారు. పేద విద్యార్థులకు సాయం చేసేందుకు ముందుకొచ్చిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ మోతిలాల్, ఎల్.రవి, పెద్దలు పాల్గొన్నారు.

## ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

కొత్తగూడెం క్రైం, జూలై 19 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని దుర్గన్‌బస్తీలో ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... దుర్గన్‌బస్తీకి చెందిన బొర్రి శ్రీవిద్య (19) బీటెక్ చదువుతోంది. తండ్రి శ్రీను గతంలో చనిపోయారు. తల్లి రాజేంద్ర (లక్ష్మి), తమ్ముడు ఉన్నారు. అయితే ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియరాలేదు.

## అత్యాచారం చేసిన నింధితున్ని అరెస్టు చేసిన పోలీసులు

పాల్వంచ క్రైం, జూలై 19 - ప్రభాతవార్త:



కేవలం 24 గంటల సమయంలోపే మానభంగం కేసులోని నింధితున్ని పాల్వంచ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 17వ తేదీ రాత్రి జరిగిన మహిళ అత్యాచారం కేసులో నింధితుడు బొల్లోరుగూడెంకు చెందిన చాపలమడుగు గణేష్‌గా గుర్తించారు. పాల్వంచ నటరాజ్ సెంటర్‌లో ఆటో కోసం ఎదురుచూస్తున్న మహిళను మాయమాటలు చెప్పి కేటీపీఎస్ పాత క్వార్టర్స్ వైపు తీసుకెళ్లి బలవంతంగా అత్యాచారం చేశాడు. ఈ విషయం బాధితురాలు పోలీసులకు తెలపడంతో పాల్వంచ పోలీసులు చక్కంగా వ్యవహరించి సదరు ముద్దాయిని పట్టుకొని అరెస్టు చేశారు.

## గిరిజనేతర్ల సమస్యకు మద్దతుగా బంజారా సంఘం శంకర్ నాయక్

ఇల్లెందు రూరల్, జూలై 19 - ప్రభాతవార్త:



గిరిజనేతరుల సమస్యల మద్దతుగా బంజారా సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఇల్లెందు మండలంలోని గిరిజనేతరులు కొన్ని రోజులుగా తమకు ఏజెన్సీలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలంటే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏజెన్సీలో ఉన్నటువంటి గిరిజనేతరులు చాస్త్రవంగానే అనేకమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని గిరిజన సంఘం నేత, రొంపేడు సర్పంచ్ శంకర్ నాయక్ మద్దతు ప్రకటిస్తూ వారికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కావాల్సినటువంటి సదుపాయాలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, పులిగండ్ల మాధవరావులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి

కొత్తగూడెం టౌన్, జూలై 19 - ప్రభాతవార్త:



విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత కల్పించే ఉద్దేశంతో భారతీయ రిజర్వు బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న సీఎఫ్ఎల్ టేకులపల్లి సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు బ్యాంకులు అందిస్తున్న సౌకర్యాలు, పొదుపు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళిక ఎలా రూపొందించుకోవాలి ఆన్‌లైన్ పేమెంట్స్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పేదల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంజేజేబీవై, జీఎంఎస్‌బీవై పథకాల గురించి వివరించారు. కేవలం సంవత్సరానికి రూ.436 చెల్లించి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన స్కీంలో చేరితే రూ.2 లక్షల జీవిత బీమా, రూ.20 చెల్లించి పీఎంఎస్‌బీవైలో చేరితే రూ.2 లక్షల ప్రమాద బీమా వస్తుందన్నారు. ప్రిన్సిపాల్, లెక్చరర్లు, ఎల్‌డీఎం రామిరెడినడ, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ ఒక వరం : ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 19 - ప్రభాతవార్త:



పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ పథకం ఒక వరం అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన చేతుల మీదుగా ఈ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి మాట్లాడుతూ... నిరుపేద మహిళలకు కల్యాణలక్ష్మీ చెక్కులను కేసీఆర్ ప్రభుత్వం ఆపన్న హస్తంతో కల్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సుజాతనగర్, జూలై 19 - ప్రభాతవార్త:

సుజాతనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు నిరసన దీక్షలో పాల్గొని గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతు ప్రకటించారు. గ్రామ పంచాయతీ కార్మికులను ఉద్దేశించి నాగా సీతారాములు మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు ప్రజల ఆరోగ్యంగా ఉంచడం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి శ్రమను గౌరవించకుండా కనీస వేతనం ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ స్వయంగా సఫాయి కార్మికునికి సలాం అంటున్నాడే తప్ప సఫాయి అన్నకు జీతాలు మాత్రం పెంచడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపుడి రాజశేఖర్, లింగం పిచ్చిరెడినడ, మడిపల్లి శ్రీనివాసులు, గద్దం లక్ష్మణ్‌రావు, చిమట నాగేశ్వరరావు, ఉబ్బనపల్లి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.






## పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలు వేయాలి : డాక్టర్ తనూజ

చంద్రుగొండ, జూలై 19 - ప్రభాతవార్త:



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం నాడు 1 నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉండే పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మందులు వేయాలని డాక్టర్ తనూజ అన్నారు. ఈ సందర్భంగా చంద్రుగొండ పీహెచ్‌సీ ఆవరణలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెనలు సందర్శించిన జెడ్పీ సీఈవో

చుంచుపల్లి, జూలై 19 - ప్రభాతవార్త:



వాతావరణ శాఖ హెచ్చరికలు, కలెక్టర్ ఆదేశాల నేపధ్యంలో గత రెండు రోజులుగా జిల్లాలో కురుసునతన్న భారీ వర్షాలకు మండలంలోని పెనుబల్లిలో ఉన్న గోధుమవాగు, పెనగడప పంచాయతీలోని మూలుగూడెం వాగులను బుధవారం జెడ్పీ సీఈవో విద్యాలతో పరిశీలించారు. లోలెవల్ వంతెనలు, లోతట్టు ప్రాంతాల వద్ద ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని చెప్పారు. మండలంలో అందరూ పంచాయతీ కార్యదర్శులు లోతట్టు ప్రాంత, లో లెవెల్ వంతెనల వద్ద ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్‌లు రెడ్డి శ్రీను, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు కార్తీక్, హనుమంతు పాల్గొన్నారు.

## ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి: ఎంపీవో

చుంచుపల్లి, జూలై 19 - ప్రభాతవార్త:



రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపధ్యంలో మండలంలోని ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎంపీవో గుంటి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి రావొద్దని చెపారు. రైతులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు పట్టుకోవద్దని, వర్షం పడటంతో పాఠశాలల విద్యార్థులు బయటికి రాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, వాహనదారులు నీరు నిల్వ ఉన్న చోట స్లిప్ అయ్యే అవకాశం ఉంటుందని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ సిబ్బంది ఏపీవో రఘుపతి, ఈసీ పిల్లి నాగరాజు, టీఏలు, ఎఫ్ఏలు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-ప్రభుత్వవిప్ రేగా**

**మణుగూరు, జులై 19, ప్రభాతవార్త.**

పినపాక నియోజకవర్గంలో వర్షాలు కురుస్తున్నాయని, వాగులు వ ంకలు పొంగి చెరువులు, కుంటలు నిండి అలుగులు పోసే అవకాశం వున్నందున వరదలు వచ్చే అవకాశం వున్నందున అధికారులు అప్రమత్తంగా వుండాలని ప్రభుత్వవిప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశించారు. బుధవారం ఆయన మణుగూరు మండలంలో పర్యటించి వాగులు, వంకలతోపాటు లోతట్టు ప్రాంతాలకు చేరిన వర్షపునీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మరో రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం వున్నందున ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు పట్టణాలు, గ్రామాల నుండి నివేదికలు తెప్పించుకొని పరిస్థితిపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కల్వర్టులు, బ్రిడ్జిలకు సంబంధించిన ప్రాంతాలపైన దృష్టి సారించి, అవసరమైన చోట హెచ్చరిక, సూచన చేయాలని అన్నారు. స్థానికంగా వున్న పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు వాగులు దాటకుండా చూడాలి

**- పాల్వంచ డీఎస్పీ వెంకటేష్**

**పాల్వంచ క్రైం, జూలై 19 – ప్రభాతవార్త:**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాబోయే 5 రోజుల వరకు భ్రారీ వర్షాల సూచన ఉన్నందున పాల్వంచ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు, పోలీస్ యూత్ క్లబ్ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ వెంకటేష్ అన్నారు. లోతట్టు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు బయటికి రాకూండా చూడాలని, రైతులకు, పశువులు, మేకల కాపరులకు చేపల వేటకు వెళ్లే వారికి వర్ష సూచనలు, చెరువు కట్టలు తెగే ప్రమాదాల గురించి, విద్యుత్ ప్రమాదాల గురించి, పిడుగు పాట్ల గురించి అవగాహన కల్పించాలని చెప్పారు.



## దుమ్ముగూడెంలో భారీ వర్షం

**-సున్నంబట్టి గ్రామానికి, మండల కేంద్రానికి తెగిపోయిన రాకపోకలు**

**-చిన్నగుబ్బలమంగీ ప్రాజెక్టులో భారీగా చేరిన వరద నీరు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో మంగళవారం రాత్రి నుండి భారీ వర్షం కురిసింది. ఎడతెరుపు లేకుండా కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. బైరాగులపాడు, సున్నంబట్టి ప్రధాన రహదారులపై వర్షం నీరు భారీగా చేరడంతో ఆ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న చిన్నగుబ్బలమంగీ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు అలుగు పోసుకుంది. మండలంలో కురిసిన బారీ వర్షానికి అనేక చెరువులు నిండి నీటితో కళకళలాడుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటి ప్రవాహం పెరగడంతో పర్ణశాల వద్ద గోదావరి పుష్కరఘాట్‌లను తాకి ప్రవహిస్తుంది. దుమ్ముగూడెం హెడ్‌లాస్కు వద్ద గోదావరి నీటి మట్టం అంతకు అంతకు పెరుగుతుంది. ఇంకా రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి నీటి మట్టం ఇంకా పెరుగుతుందని, వర్షాలు, వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్, సీఐ దోమల రమేష్‌లు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సమస్యలకు నిలయంగా ప్రభుత్వ పాఠశాలలు



**-ఇందిరాగనర్‌లోని ప్రభుత్వ పాఠశాలలోకి కుక్కలు, ఆవులు వచ్చిన కూడా స్పందించాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు**

**-పిడిఎస్‌యు ఖమ్మం డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పిడిఎస్‌యు బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఒకపక్క పుస్తకాలు విద్యార్థులకు సరిపడా ఇవ్వకుండా, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు బర్తీ చేయకుండా మరోపక్క ప్రభ్తువ పాఠశాలలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం చేయడం వల్ల నేడు జిల్లాలో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపడ బాత్రూమ్స్ లేక పోవడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం కింద నిధులు మంజూరు చేసి విద్యార్థులకు బాత్రూమ్స్ నిర్మిస్తే వాటిని ప్రారంభించకుండా విద్యార్థులను పాఠశాల సిబ్బంది, ఇబ్బంది పెడుతున్న పరిస్థితి నేడు ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కనిపిస్తుందన్నారు. ఒకపక్క రాష్ట్రంలో కుక్కలు దాడి నుండి రక్షించాలని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రచారం చేస్తుంటే మరోపక్క ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలోకి కుక్కలు, ఆవులు వస్తున్న కూడా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, సిబ్బంది కనీసం స్పందించని పరిస్థితి ఇందిరానగర్ పాఠశాలలో కనిపిస్తుందన్నారు. కావున పిడిఎస్‌యు బృందంగా ఈ సమస్యల మీద ప్రధానోపాధ్యాయులకు శైలజ దృష్టికి తీసుకెళ్తే కనీసం స్పందించలేని పరిస్థితిలో ఆమె ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి కైనా వెనకాడబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఖమ్మం నగర కార్యదర్శి కరుణ్, రవి, శివ, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం రాబందుల పాలు కాకుండా రైతులే కాపాడాలి : ఎమ్మెల్యే వనమా

**సుజాతనగర్, జూలై 19 – ప్రభాతవార్త:**



రాష్ట్రం రాబందుల పాలు కాకుండా రైతులే కాపాడాలని, ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని సుజాతనగర్ రైతు వేదికలో ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా రైతు సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో రైతులు మూడు పంటలు కావాలా... లేక మూడు గంటలు విద్యుత్ కావాలా అనే దానిపై చర్చ జరగాలన్నారు. రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, రెడ్డెం తులసిరెడ్డి ఎంపీటీసీలు మూడ్ గణేష్, సర్పంచ్‌లు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు పెద్దమళ్ల నరేంద్ర ప్రసాద్, శ్యాంసుందర్‌రెడ్డి, సత్యనారాయణ, గాజుల సీతారామయ్య, బత్తుల రమేష్, బత్తుల కేశవరావు, సత్తిరెడ్డి, అమృతరావు, నెహ్రు, సాంబయ్య, ఇస్తారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్ కరకట్ట అసంపూర్తి నిర్మాణాలపై రైతుల ఆగ్రహం

**-పంట పొలాల్లో భారీగా చేరిన వరద నీరు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



సీతమ్మసాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణాలను అ ర్ధ ం త ర ం గా ఆపేయడంతో ఆ ప్రాంతంలోని ఉన్న పొల్లాల్లో భారీగా వర్షం నీరు చేరి రైతుల వ్యవసాయ పనులను తీవ్రంగా ఆటంకం కలుగుతుందని, చర్ల, దుమ్ముగూడెం మండలాల సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు ఆరోపించారు. దుమ్ముగూడెం మండలంలో మంగళవారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు కరకట్ట నిర్మాణాల వద్ద మధ్యమధ్యలో గ్యాప్ ఉండడం వల్ల వరద నీరు పొలాల్లో చేరి రైతుల వ్యవసాయ పనులను తీవ్రంగా ఆటంకం కలిగించిందని, ముందు ముందు మరింత సమస్యలను రైతులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆయన వాపోయారు. సీతమ్మప్రాజెక్టు కరకట్ట నిర్మాణాల వల్ల నష్టపోతున్న రైతాంగానికి రూ.30లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పోలీస్ అన్నా... మీకు సలాం

**పాల్వంచ క్రైం, జూలై 19 – ప్రభాతవార్త:**

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని



సీతారాంపట్నం గ్రామం సమీపంలో అదుపుతప్పి గుర్తు తెలియని వ్యక్తి వ్యవసాయ బావిలో పడ్డాడు. ఇది గమనించిన పోలీస్ కానిస్టేబుళ్లు భాను, శంకర్‌లు తమ ప్రాణాలకు తెగించి బావిలోకి దిగి సదరు వ్యక్తిని సురక్షితంగా బయటికి తీశారు. ఇది చూసిన స్థానికులు పోలీసులకు సలాం చేశారు.

# 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

## 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలి

### జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



**ఖమ్మం, జూలై 18, ప్రభాతవార్త :**
1 నుండి 19సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నావరణ దినోత్సవం పురస్కరించుకుని, బుధవారం ఐడీవోసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి జిల్లా కార్యాచరణ ప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత సరైన ఎదుగుదల ఉండదని, వీటిని నియంత్రించి ఆరోగ్య సమాజం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎటువంటి హానీ ఉండదని, నులిపురుగులను అరికట్టడానికి 1 నుండి 19సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికి ఈ మాత్రలు వేయాలని ఆయన తెలిపారు. ఈ మాత్రల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, బరువు తగ్గడం, కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చని కలెక్టర్ అన్నారు. పిల్లల ఆరుబయట వట్టి కాళ్ళతో ఆడుకోవడం, మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడం లాంటి వాటివల్ల నులిపురుగులు తయారవుతాయని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 3,11,317మంది 1 నుండి 19సంవత్సరాల వయస్సు పిల్లలు ఉన్నారు వీరందరికి నేడు మాత్రలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. భోజనం తర్వాత 1 నుండి 2సంవత్సరాల వయస్సు వారికి సగం మాత్ర, 2నుండి 3సంవత్సరాల పిల్లలకు 1మాత్ర క్రష్ చేసి ఇవ్వాలని, 3సంవత్సరాల నుండి 19సంవత్సరాల వయస్సు వారికి మాత్ర మ్రింగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, వారిని భాగస్వామ్యం చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినంకు సంబంధించి రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా॥ బి మాలతి, జడ్పీసీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, డీసీహెచ్‌వో డా॥ వెంకటేశ్వర్లు, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కృష్ణనాయక్, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా సంక్షేమ అధికారిణి జి జ్యోతి, సీఎంవో రాజశేఖర్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.






## కలెక్టరేట్‌లో సోలార్ పార్కింగ్ షెడ్

**ఖమ్మం, జూలై 19, ప్రభాతవార్త :**
ఐడీవోసీలో అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్ కొరకు రూ. 100.78లక్షలతో నిర్మిస్తున్న సోలార్ పార్కింగ్ షెడ్ నిర్మాణ ప్రగతిని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం పరిశీలించారు. పనులు పురోగతిలో ఉన్నట్లు 6షెడ్ల నిర్మాణానికి గాను 3షెడ్ల నిర్మాణం పూర్తయినట్లు ఆయన అన్నారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఇట్టి సోలార్ షెడ్‌తో 100కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్ గ్రేడ్‌కు అనుసంధానం చేస్తారని కలెక్టర్ తెలిపారు.

## ఖమ్మంలో ఎంఆర్ఎఫ్ షోరూం ప్రారంభం

**ఖమ్మం, జూలై 19, ప్రభాతవార్త :**



ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ సర్కిల్‌లో ఎంఆర్ఎఫన న్యూరాఘవేంద్ర టి అండ్ ఎస్ షోరూమ్ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి ఎంఆర్ఎఫ్ కంపెనీ నుండి ముఖ్య అతిథిగా సౌత్ డీవీఎం ఈశ్వర్ పి ఇతనాల్ డిస్ట్రిక్ మేనేజర్ వరంగల్ వై రవికిరణ్‌లు హాజరైయ్యారు. వీరిని శాలువాలతో ఎంఆర్ఎఫ్ షోరూమ్ యజమానులు రామారావు, రాజేష్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.... ఇప్పటివరకు ఎంఆర్ఎఫ్ కంపెనీ టైర్స్ అమ్మకం మాత్రమే జరుగుతుందని ప్రజలకు మరింత చెరువయ్యేందుకు సర్వీస్‌ని కూడా ఈ షోరూం నుంచి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెల్స్ అండ్ టెక్నికల్ ఇంజనీర్, ఖమ్మం ఎఆర్ఎఫ్ ఇన్‌చార్జీ మరం సాయికిరణ్, సెల్స్ అండ్ టెక్నికల్ ఇంజనీర్ శివారెడ్డి, టెర్రిటర్ ఎగ్జిక్యూటీవ్ దీపక్, విజయ్, ఫీల్డ్ సర్వీస్ ఇంజనీర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం కమీషనర్ మాన్సూన్ గురించి మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది. ఈ మాన్సూన్ సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయంలో ఎమర్జెన్సీ కంట్రోల్ యూనిట్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఎక్కడెక్కడ వాటర్ ఆగుతవో గుర్తించి నీరు త్వరగా పోయేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. శిథిలావస్థకు చేరినటువంటి బిల్డింగులు గుర్తించి వాటిని డిమాలిష్ చేయాలని అన్నారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించి తొలగించాలి అంతే డీఆర్ఎఫ్ సిబ్బంది అన్ని వేళలా అప్రమత్తంగా ఉండవలసిందిగా ఆదేశించడం జరిగింది. మ్యాన్ హోల్స్ అన్ని మూసి ఉంచేలా చూడాలని, ఒకవేళ మూసి లేనటువంటి మ్యాన్ హోల్స్‌ని త్వరగా మూసివేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎక్కడ పైప్‌లైన్ లీక్ అవ్వకుండా, పైప్ లైన్‌లోకి మురికి నీళ్లు పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# అదనపు కలెక్టర్ స్నేహలత సేవలు మరువలేనివి



## స్నేహలత వీడ్కోలు సభలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం , జూలై 19, ప్రభాతవార్త :**
జిల్లా సమగ్రాభివృద్ధికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా స్నేహలత మొగిలి అత్యుత్తమ సేవలు అందించారని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. బుధవారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమీషనర్‌గా వెళ్లిన స్నేహలత మొగిలి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాకు మొదటి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమింపబడి 3సంవత్సరాలకు పైగా జిల్లాలో విశిష్ట సేవలు అందించారన్నారు. గ్రామ పంచాయితీలు స్థానిక సంస్థలు బలోపేతంతోనే బంగారు తెలంగాణ సాధ్యమని మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం అదనపు కలెక్టర్ పోస్టులు ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. జిల్లాలో పల్లె, పట్టణ ప్రగతి, దళితబంధు మన ఊరు – మన బడి లాంటి ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలులో జిల్లా ఉన్నత స్థానంలో నిలుపుటలో స్నేహలత పాత్ర ఎంతో ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం పొంది ప్రజల్లో ప్రభుత్వం ఆస్పతులపై నమ్మకం పెంచారని, మార్గదర్శకంగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో బదిలీపై వెలుతున్నారని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి మాట్లాడుతూ... విధి నిర్వహణలో స్వేచ్ఛ నిచ్చి ప్రోత్సాహించారని ఖమ్మంలో పనిచేయడంతో మంచి అనుభవమని, విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్‌ని జిల్లా కలెక్టర్, అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఎన్ మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ ఆఫీసర్స్‌కు ఆర్థిక సహాయం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



జిల్లాలోని హోంగార్డు ఆఫీసర్స్‌కు ఆర్థిక సహా యాన్ని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ అందజేశారు. అనారోగ్య సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన హోంగార్డులకు మంజూరైన రూ.5వేల మెడికల్ బిల్లుల మొత్తాన్ని అదేవిధంగా హోంగార్డుల కుమార్తె వివాహానికి నిమిత్తం ఒక్కొక్కరికి మంజూరైన రూ.10వేల మొత్తాన్ని పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ నగదు చెక్కులను హోంగార్డు ఆఫీసర్లు వై.జాన్, బీ.శ్రీను, ఎం.నాగేశ్వరరావు, డి.అనురాధిలు పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సాంబశివరావు పాల్గొన్నారు.




## మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

మణుగూరు,జులై19,ప్రభాతవార్త.



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వరుసగా రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు మణుగూరు ఓసీ,పీకేఓసీ-4,ఓసీ-2 గనుల్లోకి,క్వారీలోకి వర్షపు నీరు చేరింది.దీంతో ఓవర్ బర్డెన్(ఒబి)కోల్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.వర్షాలకు రోడ్లన్నీ బురదమయం కావంతో యంత్రాలు నడిచే పిరిస్థితి లేక ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.గనుల్లో చేరిన వర్షపు నీరును పంపుల ద్వారా మోటార్లతో తోడేస్తున్నారు.నిల్వవున్న బొగ్గును సరఫరా చేస్తున్నట్లు బొగ్గు ఉత్పత్తి,ఓపీబీ ఉత్పత్తికి నష్టం జరిగినట్లు అంచనా.మణుగూరు ఏరియాలో 28మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## మణుగూరుకు జలశోభ

-అద్భుతంగా రథంగుట్ట జలపాతాలు

-తరలివస్తున్న జనం

మణుగూరు,జులై19,ప్రభాతవార్త



మణుగూరు మండలంలోని రథంగుట్ట వద్ద జలపాతాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.రథంగుట్టపై నుండి 30అడుగుల ఎత్తునుండి నీరు పడుతుంది.రథంగుట్ట జలపాతాలు అద్భుతంగా చూడ మనోహరంగా ఉంది.దీంతో మణుగూరుకు జలశోభ సంతరివచుకుంది.ప్రకృతి వడిలోనుండి వచ్చే జలపాత అందాలను చూసేందుకు జనం భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.కొండపై నుండి పడే నీళ్ళలో చిన్న, పెద్ద తేడా లేకుండా జలకాలాడుతూ కేరింతలు కొడుతున్నారు.

## కారును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

అశ్వాపురం,జులై19,ప్రభాతవార్త.

మండలకేంద్రంలోని హిందుస్తాన్ పెట్రోలియం బంకు సమీపంలో బుధవారం కారును ఆర్టీసీ అద్దెబస్సు ఢీ కొనడంతో కారు ముందు భాగం నుజ్జయింది.కారులో ప్రయాణిస్తున్న భారజల కర్మాగార ఉద్యోగి భూక్యా నాగరాజు దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు క్షతగాత్రులను వెంటనే మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.




# అధికారులు అప్రమత్తంగా వుండాలి : ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు,జులై19,ప్రభాతవార్త.



ప్రభుత్వవిప్ రేగా పినపాక నియోజకవర్గంలో వర్షాలు కురుస్తున్నాయని,వాగులు వ ంకలు పొంగి చెరువులు,కుంటలు నిండి అలుగులు పోసే అవకాశం వున్నందున వరదలు వచ్చే అవకాశం వున్నందున అధికారులు అప్రమత్తంగా వుండాలని ప్రభుత్వవిప్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధేశించారు.బుధవారం ఆయన మణుగూరు మండలంలో పర్యటించి వాగులు,వంకలతోపాటు లోతట్టు ప్రాంతాలకు చేరిన వర్షపునీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం వున్నందున ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు.ఎప్పటికప్పుడు అధికారులు పట్టణాలు,గ్రామాల నుండి నివేదికలు తెప్పించుకొని పరిస్థితిపై చర్యలు తీసుకోవాలన్నారు,.ముఖ్యంగా కల్వర్టులు,బ్రిడ్జిలకు సంబంధించిన ప్రాంతాలపైన దృష్టి సారించి,అవసరమైన చోట హెచ్చరిక, సూచన చేయాలని అన్నారు.స్థానింకగా వున్న పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

-గోదావరి పరీవాహకప్రాంతాల ప్రజలను

అప్రమత్తం చేసిన అధికారులు

అశ్వాపురం,జులై19,ప్రభాతవార్త.



గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకుతోడు గోదావరి నీటిమట్టం పెరుగుతుండటంతో మండలప్రజలు,ముఖ్యంగా గోదావరి పరీవాహక ప్రా ంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని మండల ప్రత్యేక అధికారి మణుగూరు ఎడిఎ తాతారావు,తహశీల్దార్ ఎం.ఎ రాజు అన్నారు. బుధవారం వారు గొందిగూడెం సమీపంలోని ఇసుకవాగు,తుమ్మలచెరువు పంచాయతీలోని లోతువాగు,రామచంద్రాపురం స్టేజి సమీపంలోని కడాలబుడ్డి వాగు ప్రాంతాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులను దాటేందుకు ప్రయత్నించవద్దని, గోదావరి వరదలు పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏ క్షణాన్నైనా పునరావాస కేంద్రాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని,జాలర్లకు పడవలు సిద్దంగా వుంచాలని తెలిపారు. ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ఐ నాగమణి,వీఆర్ఏలు రాజ్‌కుమార్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్యపనులు చేపడుతున్న ప్రజాప్రతినిధులు

అశ్వాపురం,జులై19,ప్రభాతవార్త.



రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు సమ్మెచేస్తున్న నేపథ్యంలో పల్లెల్లో పారిశుధ్యపనులు పడక వేయడంతోపాటు,మూడు రోజులుగా మండల వ్యాప్తంగా వర్షాలు పడుతుండటంతో చెత్త పేరుకుపోయి ఈగలకు,దోమలకు నిలయాలుగా మారుతున్న పరిస్థితులను గమనించిన మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ స్వయంగా గ్రామంలోని వీధులన్నీ తిరిగి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు.సర్పంచ్ పంచాయతీ ట్రాక్టర్ నడపగా,ఉపసర్పంచ్ చెత్తను ట్రాక్టరులో నింపాడు.ప్రజాప్రతినిధుల సేవానిరతి పట్ల గ్రామప్రజలు మండల అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గూడు చెదిరిన నిరుపేదకు నవీన్‌బాబు ఆపన్నహస్తం

పినపాక,జులై19,ప్రభాతవార్త.



మండలంలో గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు చింతల బయ్యారంలోని పొనగంటి పార్వతమ్మ పూరిల్లు నేలమట్టమవడంతో కుటుంబసభ్యులు నిరాశ్రయులైనారు.ఎడతెరిపిలేని వర్షానికి ఏమిచేయాలో తెలియని నిస్సహాయులుగా వున్న వారి విషయం సామాజిక మాద్యమాల ద్వారా తెలుసుకున్న మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త నవీన్‌బాబు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తక్షణసాయంగా 10వేల రూపాయల నగదు,50కిలోల బియ ్యం, నిత్యావసరాలను అందజేశారు.అంతేకాక నేనున్నాని భరోసా కల్పిస్తూ వెంటనే నివాసం ఏర్పరచుకునేందుకు సిమెంటు స్థంభాలను,రేకులను అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు నవీన్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో పలుమార్లు నియోజకవర్గంలో నవీన్‌బాబు అందించిన సేవా కార్యక్రమాలపట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార య్క్రమంలో గ్రామస్తులు పొనగంటి రామకృష్ణ,కురుకూరు శ్రీనివాసరావు, సమ్మయ్య, కిషోర్,పొనగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభం

పినపాక గడ్డ కాంగ్రెస్ అడ్డ

డీసీసీ అధ్యక్షులు పొదెం వీరాయ్య

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు,భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య బుధవారం ప్రారంభించారు.మోదట అంబేద్కర్,రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూల మాలలువేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు ప్రజలను మోసపూరితహామీలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు.పినపాక భివృద్ధి.కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు.ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పథకాలే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా మాజీ జెడ్పి చైర్మెన్,మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర, పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, పీసీసీ సభ్యులు చందా సంతోష్‌కుమార్,నియోజకవర్గ ఇంచార్జ్ మోత్కూరి ధర్మారావు మండల అధ్యక్షు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,పినపాక నియోజకవర్గ నాయకులు బట్టా విజయగాంధీ,సమత్ భట్టుపల్లి సర్పంచ్,పొలెబొయిన శ్రీవాణి,భట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, మండల మహిళా నాయకురాలు చందా వెంకటరత్తమ్మ,పార్టీ నాయకులు,కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

# 24 గంటల కరెంటు ఇచ్చేది బీఆర్ఎస్ ఒక్కటే..

## ఎమ్మెల్యే హరిప్రియ స్పష్టం

ఇల్లెందు, ప్రభాతవార్త :

రైతులకు వ్యవసాయానికి 24 గంటల కెట్టు ఇచ్చేది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ స్పష్టం చేశారు. ఇల్లెందు మండలం సుదిమళ్ల గ్రామ పంచాయతీలోని రైతువేధికలో ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం ఆమె పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశాలతో టీ కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంటు చాలు, 24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదని చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రైతువేదికల వద్ద సమావేశం



నిర్వహించి కాంగ్రెస్ కుట్రలను రైతులకు వివరించాలని పిలుపునివ్వడంతో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన రైతువేదికలో రైతులతో సమావేవం నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తుతో పాటు రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలతో రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్‌ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుంజ కృష్ణ, సుభాష్‌నగర్ సర్పంచి వల్లాల మంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, రైతు కమిటీసభ్యులు పూనెం కమలమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఫూజి, ఉప సర్పంచి తాండ్ర నాగరాజు, ఇందిరానటర్ వార్డు సభ్యుడు నీలం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం ఇల్లెందులో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 23న ఇల్లెందులో జరగబోయే ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు ప్రతి గ్రామం నుంచి వంద మంది రావాలని సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కొందరు అధికార పార్టీకి చెందిన వారు, కమ్యూనిస్టులు కలిసి గిరిజనేతరులను రెచ్చగొట్టి ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా సంపాదిస్తున్న భూములను



కాపాడుకోవడం కోసం రాజకీయ స్వలాభం కోసం కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా చేస్తున్న ప్రయత్నాలను గిరిజనులు, గిరిజనేతరులు అందరూ గమనించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఈసం నర్సింహారావుదొర, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, జేఏసీ కో కన్వీనర్ వట్టం కన్నయ్య, మీసాల రామచంద్రు, చింతా ఉపేందర్, ఆదివాసీ నాయకులు సువర్ణపాక శ్రీకాంత్, ధనసరి రామ్మూర్తిలు పాల్గొన్నారు.

# యేండ్లు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణానికి అతిలేదు గతిలేదు

గార్ల, జులై19 ప్రభాతవార్త:

పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని దశాబ్దకాలం నుండి సిపిఐ ఆద్వర్యంలో పోరాటాలు, ఆందోళనలు, పాదయాత్రలు చేపట్టినా, ప్రతియేటా ప్రజలు ప్రమాదాలభారిన పడిన ప్రభుత్వాలలో చురుకు, చలనం లేకుండా పోయిందని, ఈప్రాంతాల ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు ఇటివల కాలంలో హామీలు ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణానికి అతిలేదు గతిలేదని సిపిఐ రాష్ట్రకమిటి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఒకవైపు జోరుగా వర్షం కురుస్తున్నా లెక్కచేయక సిపిఐ మండల కమిటి ఆద్వర్యంలో పాఖాల యేటివద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వర్షాకాలం ప్రారంభమైతే చాలు రాంపురం, మద్దివంచ పంచాయితీ పరిది




గ్రామాల ప్రజలకు ప్రాణసంకటిగా ఉంటుందని, చెక్‌డ్యాం మీదుగా వరదప్రవహాంతో మూడు నుండి నాలుగు నెలల పాటు మండలకేంద్రానికి రహదారి మార్గం మూతపడుతుందని, నిత్యం కూలీలు, వ్యవసాయ పనులు, పట్టణ ప్రాంతాలకు నిత్యం వెళ్ళే రోజువారి కూలీలు, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్ళాలన్నా 40కీ.మి దూరం చుట్టు తిరిగి రావాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి ఎర్పడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. నిత్యం పనిచేస్తేనే ఇంట్లో పూటగడవని కూలీలు, అభంశుభం తెలియని చదువులకై నిత్యం వెళ్ళాల్సిన విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రైల్వేబ్రిడ్జి మీదుగా బిక్కుబిక్కుమంటు ప్రయాణం సాగిస్తు సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణం చేపట్టడంలో ఇంతనిర్లక్ష్యం ప్రభుత్వానికి తగదన్నారు. ప్రజల బాగోగులు పట్టని ప్రజాప్రతినిధులు ఈప్రాంతాలకు సందర్శించే హక్కులేదని, రానున్న రోజులలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈప్రాంత ప్రజలపై చిత్తశుద్ది ఉంటే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు దూపాటి జనార్ధన్, మాగం లోకేష్, శ్రీరాముల శ్రీనివాస్, సంతపురి సాయి, భాసిపంగు అరవిందు, రాసూరి సతీష్, మునగాల అశోక్, తదితరులున్నారు.

# అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

గార్ల, జులై19 ప్రభాతవార్త:

గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవిద్యా సంవత్సరానికి గాను అతిధి అద్యాపక పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఆరెం నరసమ్మ బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. కామర్స్-2, తెలుగు-1, కంప్యూటర్ సైన్స్-1 పోస్టులకు గాను బోధించుటకు ఆసక్తి కలిగి ఆయా సబ్జెక్టులలో మాస్టర్ డిగ్రీలో జనరల్, బిసి కెటగిరి అభ్యర్థులు 55శాతం మార్కులు, ఎస్సి, ఎస్టి అభ్యర్థులు 50శాతం మార్కులతో ఉండాలని, సంబందిత సబ్జెక్టులలో పిహెచ్‌డి, నెట్, స్లెట్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బోధనానుభవం ఉన్నవారు సర్వీస్ సర్టిఫికెట్‌ను ధరఖాస్తుతో జతచేయాలని, ఒకజత జీరాక్సు కాపీలతో స్థానిక డిగ్రీకళాశాలలో ఈనెల21 సాయంత్రం 4గం,ల లోపు అందజేయాలని, తదుపరి ధరఖాస్తులు అనుమతించబడవని ఆమే తెలిపారు. అభ్యర్థుల కాలపరిమితి కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఉంటుందని, 22న ఉదయం 11గం.లకు డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించబడునని, మరిన్నీ వివరాలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఎ.నరసమ్మ 7036142044 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని పెర్కొన్నారు.




## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు



గుండాల, జులై 19 ప్రభాతవార్త :

ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య అన్నారు. మండల పరిధిలోని దేవళ్ళగూడెం ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేసారు. పలు రికార్డులను పరిశీలించి అసంపూర్తిగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థుల సామర్ద్యాన్ని పరిశీలించి సదరు ఉపాద్యాయునిపై అసహనం వ్యక్తంచేసారు. విద్యార్థులకు విద్యను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాద్యాయునికి షోకాజ్‌నోటీస్ జారీచేయడంతోపాటు తదుపరి చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు.

## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలో బుధవారం కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి నిర్వహించారు. మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగి వారసులకు ఎస్ఓటూజీఎం మల్లారపు మల్లారెడ్డి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి, అనారోగ్యంతో మరణించిన హరీష్‌చంద్ ఈఈ (సివిల్) వారి వారసుడికి, కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్యూ నిర్వహించి వారి వివరాలు సేకరించి నమోదు చేశారు. ముఖాముఖి పూర్తయిన తర్వాత వైద్య పరీక్షల కొరకు పంపించి నియామక ఉత్తర్వలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఈఈ సివిల్ శేషుకుమార్, సీనియర్ అసిస్టెంట్ జి.రవి, సింధుప్రియలు పాల్గొన్నారు.

## మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తోడేటి నాగేశ్వర రావు, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డి. వెంకన్న రావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లెందులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. కేవోసీ నుంచి, ఇల్లెందు సీఎస్‌పీ వరకు బొగ్గు రవాణా చేస్తున్న కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల పెంపుకోసం యాజమాన్యం ముందుకు రావాలని కోరారు. మోటార్ వర్కర్స్ యూనియన్ ఇల్లెందు బ్రాంచి కమిటీ అధ్యక్షుడు పల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోరె వెంకటేశ్వర్లు, బి.రమేష్, శంకర్, భద్రం, బాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

## -పామాయిల్ రైతులకు ప్రభుత్వం అండగా ఉంది-పవర్ ప్లాంట్ భూమిపూజలో ఎమ్మెల్యే మెచ్చా





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. అశ్వారావుపేటకు రూ.150కోట్లతో మరో పామాయిల్ కర్మాగారంను ప్రభుత్వం మంజూరి చేసిన నేపథ్యంలో బుధవారం మొదటి దశలో భాగంగా రూ.39కోట్లతో 2.5ఎండబ్ల్యూ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణరాజుతో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆయన సొంత నియోజకవర్గంగా భావించి ఏది అడిగినా వెంటనే ముఖ్యమంత్రి కెసిఆర్ మంజూరి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో పామాయిల్ రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూ.150కోట్లతో మరో కర్మాగారం మంజూరి చేశారన్నారు. ఈ కర్మాగారం ఏర్పాటుతో ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 2500ల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బండి పుల్లారావు, పామాయిల్ మేనేజర్, సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు




### ఆశ్రమ పాఠశాలలో ముగిసిన బాయ్స్ ఫర్ చేంజ్



దమ్మపేటరూరల్,జులై 19 ప్రభాతవార్త :

మండల పరిదిలోని పార్కలగండి ఆశ్రమ బాలుర పాఠశాలలో ఈ నెల 10 వతేదీనుండి నిర్వహించబడుచున్న బాయ్స్ ఫర్ చేంజ్ కార్యక్రమం నేటితో ముగియడంతో బుధవారం ముగింపు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి.ధర్మా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాయిస్ ఫర్ గర్ల్స్ అండ్ బాయ్స్ ఫర్ చేంజ్ కార్యక్రమాల ద్వారా జీవితానికి కావాలసిన పలు అంశాలను క్రొత్తగా నేర్చుకున్నారని అన్నారు. వీటితో పాటుగా విద్యార్థులు నైతిక విలువలు,విద్య పట్ల శ్రద్ధ, భవిస్యత్ ప్రణాళికలు ఎలా వేసుకోవాలి, ఆరోగ్యకరమైన సంబందాలు, ఆరోగ్య వంతమైన జీవనం,స్వీయ అవగాహన తదితర అంశాలతో పాటుగా మరికొన్ని అంశాలు నేర్చుకున్నారని తెలిపారు. వీటితో పాటుగా ఆటలు, పాటలు, నృత్య ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలపట్ల అవగాహన పొందారని సంతోషం వెల్లడి చేశారు. ఇటువంటి కార్యక్రమాలను ఐటిడిఏ పివో ప్రోత్సాహంతో ఎన్జీవో సంస్థల ద్వారా అన్ని ఆశ్రమ పాఠశాల్లో నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 7నుండి 9వతరగతి వరకు దాదాపుగా 250 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ కో ఆర్డినేటర్ గోపినాధ్,కౌన్సిలర్లు భరత్,లోకేష్, కృష్ణ చైతన్య,సంపత్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పోటీ కార్మికులచే పారిశుద్ధ్య పనులు

### అడ్డుకున్న జిపి కార్మికులు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:





గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో పంచాయతీ అధికారులు బుధవారం పోటీ కార్మికులను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్మికులు పోటీ కార్మికులను అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సమస్యల సాధనలో భాగంగా జిపి కార్మికులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో తెల్లవారుజామున పేటమాలపల్లి నుండి పోటీ కార్మికులను తీసుకువచ్చి పోలీస్ స్టేషన్ కూడలిలో పనిచేయించే ప్రయత్నం చేయగా సమ్మెలో కూర్చొన్న కార్మికులు వెళ్ళి వారు పనిచేయకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న ఎస్ఐ రాజేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం కార్మిక జెఎసి నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్ళుగా పలు విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం లేక పోవడంతో చాలీ చాలని వేతనంతో పస్తులు ఉండాల్సి వస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కాలం గడిపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ సమ్మె చేస్తామన్నారు. పోటీ కార్మికులను అడ్డుకునే క్రమంలో సిపిఎం నాయకులు చిరంజీవి, ప్రజాపంథా నాయకులు జి ప్రభాకర్‌లు సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జెఎసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### 14వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె



దమ్మపేట, జూలై 19 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈక్రమంలో సమ్మె శిబిరాన్ని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు మద్దతు తెలిపి మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడుతున్న జిపి కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు. తక్షణం పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని లేని పక్షంలో అఖిలపక్ష పార్టీల తరపున పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను ముఖ్యమంత్రి తక్షణం పరిష్కరించాలని పేర్కొన్నారు. వర్షాకాలం కార్మికులు పనిచేయకుండా సమ్మెలో ఉండటం వలన ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇదిలా ఉండగా దాదాపు 120 మంది జిపి కార్మికులకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ భాస్కరరావు, పిట్టల అర్జున్, అత్తులూరి వెకంటరామారావు, మోరంపూడి శ్రీనివాసరావు, అమర్లపూడి రాము, గడ్డిపాటి సత్యం, తంగెళ్ళమూడి శివకృష్ణ, రహీం పాల్గొన్నారు.

### మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రవి

దమ్మపేట, జూలై 19 ప్రభాతవార్త:



వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవి కుమార్ మండల ప్రజలకు సూచించారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలపడంతో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, పిల్లలను బయటకు రానీయవద్దని, చేపల వేటకు వాగులు, వంకల వద్దకు వెళ్ళవద్దని అన్నారు. వాగులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గేదెల కాపరులు, రైతులు జాగ్రత్త పాటించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున పరిసరాల పరిశుభ్రతను ప్రజలే శుభ్రం చేసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా 100కు డయల్ చేయాలన్నారు.

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

డిండి, జూలై 19 ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన వేముల రమేష్ అనే యువకుడు మృతిచెందడంతో డిండికి చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా డిండికి చెందిన 28మంది సభ్యులతో ఏర్పాటైన చేయూత ఫౌండేషన్ నిరుపేదలు మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్,పొట్టబత్తిని వెంకటేష్,నూనె జనార్దన్, కొత్ర మధు, కొంపల్లి వేణుగోపాల్, దుబ్బ రవి,గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్, మునగపాటి శ్రీను, కాసుల ద్రోణాచారి, చింతపల్లి నరేష్, బికుమండ్ల రంగయ్య, కటికర్ల లింగమయ్య, పొలం శ్రీను, బుషిపాక గోవర్ధన్,మల్లేశ్, నూకం అంజనేయులు,అలి వెల్డింగ్, మహేష్, సింకారు సైదా పాల్గొన్నారు.

# 14వ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల సమ్మె

కట్టంగూర్, జూలై 19 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా గత పద్నాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారం కోసం ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకురాలు కాసర్ల స్వప్నారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు పొన్న అంజయ్యలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జరుగుతున్న దీక్షలో వారు పాల్గొని మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానమనేది కార్మికుల శ్రమను దోచుకునేందుకు వెట్టికి ప్రభుత్వం పెట్టిన మరో పేరు అన్నారు. క్యాడర్ల వారీగా 16వేల నుండి 27వేల వరకు వేతనాలను నిర్ణయిస్తూ ప్రతి ఉద్యోగికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ తోపాటు, ఎవరైనా గ్రామపంచాయతీ కార్మికులు మరణిస్తే 10లక్షల నష్టపరిహారాన్ని చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్హత ఉన్న పంచాయతీ కార్మికులను సహాయ గ్రామపంచాయతీ కార్యదర్శిగా, జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్‌గా నియమాంకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తాటి కొండయ్య, కానుగు వెంకన్న, పల్లె జానయ్య, భాగ్యరేఖ, గుడుగుంట్ల వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

# రాహుల్‌పై కెటిఆర్ వ్యాఖ్యలకు ఖండన

## -ఉచిత విద్యుత్‌పై బిఆర్ఎస్ వక్రీకరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 19*

ఉచిత విద్యుత్ అంశంపై పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని వైరా నియోజకవర్గ నాయకులు, పిసిసి సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లి పార్టీ కార్యాలయంలో బుదవారం విలేకరులతో మాట్లాడుతూ ఉచిత విద్యుత్ అంశంపై అమెరికాలో చేసిన వ్యాఖ్యలను ముందు,చివరి మాటలను తొలగించి తమకు అనుకూలంగా బిఆర్ఎస్ నేతలు వక్రీకరించటం సరికాదన్నారు. అదికార పార్టీ ఎక్కడ నిరసనలు తెలపటం చూడలేదని, వాస్తవ పరిస్తితులనే తెలియజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాందీ వంటి మహనీయ నాయకునిపై కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తెలంగాణ సమాజానికే సిగ్గుచేటు తెచ్చిన సందర్భమిదన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చే క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేకే బిఆర్ఎస్ పార్టీ దిగజారుడు రాజకీయాలను అనుసరిస్తుందన్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై 20 కుంటల భూమి విషయమై చేస్తున్న హడావిడి కేవలం కక్ష సాదింపు చర్యలాగే కనిపిస్తుందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలంతా ఆదరిస్తున్న క్రమంలో ఓటమి భయంతోనే బిఆర్ఎస్ పార్టీ ప్రవర్తిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటలు ఉచిత విద్యుత్ సౌకర్యంతో పాటు రైతులకు ఏక కాలంలో ఋణమాఫీ అందివ్వడంతోపాటు పెట్టుబడి సాయం రూ. 15వేలు అందజేస్తున్నందన్నారు. ఈ కార్యక్రమంలో మేదరవీరప్రతాప్ టోనీ, సొసైటీ డైరక్టర్ బానోతు హీరాలాల్,యూత్ కాంగ్రెస్ ఉపాద్యక్షులు దారావత్ వినోద్‌నాయక్, చట్టు వీరభద్రం, పాటి నరసయ్య, సురేందర్‌మణియార్, గుగులోతు బీముడు, తాజుద్దీన్, తోటకూరి రాంబాబు, గుగులోతు కళ్యాణ్, భూక్యా గణేష్, వాంకుడోతు ప్రేమ్, కిలారు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# లోలెవల్ బ్రిడ్జితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

*-వాగు ఉధృతితో డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రమాదం-మంత్రి గారూ.. హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయండి..*

*-వర్షాకాలం వస్తే లోలెవల్ బ్రిడ్జితో రాకపోకలు బంద్-ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని వైనం -ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా..?*

*కారేపల్లి, జూలై 19, ప్రభాతవార్త*

సంవత్సరాల తరబడి రహదారి మార్గంపై వరా ్షకాలం వచ్చిందంటే బుగ్గవాగు ఉధృతితో వాహనాల రాకపోకలు నిలిచిపోవడం విదితమే. హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపినా ఎవరూ పట్టించుకోవడంతో 30 గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. జిల్లా మంత్రిగారు మీరైనా ఈ సమస్యను పరిష్కరించాలని సంబందిత గ్రామాల ప్రజలు ఎదురుచూసు ్తన్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లి-మాదారం ప్రధాన రహదారి మార్గంలో పేరుపల్లి సమీపం వద్ద బుగ్గవాగుపై లోలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసి సంవత్సరాలు దాటుతుంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో బుగ్గవాగు ఉధృతి తీవ్రంగా ఉండటంతో బ్రిడ్జిపైన 5 అడుగుల వరదనీరు ప్రవహిస్తూ ఉంటుంది. దీంతో ఈ రహదారి మార్గంలో నడిచే వాహనాల రాకపోకలు వరద ప్రవాహం తగ్గేంతవరకు నిలిచిపోతాయి. ఈ మార్గం ద్వారానే చెన్న ంగలగడ్డ, ఒడ్డుగూడెం, చిన్నకట్టుగూడెం, నిజాంపేట, మహబూబాబాద్, ప్రదాన రహదారి మార్గానికి



వాహనాలు ప్రతి నిత్యం తిరుగుతూ ఉంటాయి. గతంలో ఇదే మార్గంలో గుంపెళ్లగూడెం గ్రామ సమీపంలో నక్కలవర్రె వాగువద్ద ప్రమాదం జరిగి ఇరువురు మృతి చెందిన విషయం విదితమే. ఈ సంఘటన జరిగిన తరువాతనే అదికారులు అప్రమత్తమై రూ. 25లక్షలకు పైగా నిదులు మంజూరి చేయడంతో నక్కలవర్రెపై హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసారు. ప్రమాదాలు జరిగితేనే అధికారులుగానీ, రాజకీయ పార్టీలు గానీ ప్రజాప్రతినిధులు గానీ స్పందిస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నిత్యం తిరిగే వాహనదారులు వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం. గత 2 రోజుల నుండి బారీ వర్షాలు కురుస్తుండటంతో వాగు పక్కనే గల డబుల్ బెడ్‌రూం లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే లో లెవల్ బ్రిడ్డి ఉండటంతో



బుగ్గవాగుసమీపంలోనే దబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పగించారు. దీంతో ప్రతి ఏడాది సంబందిత లబ్దిదారులను సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమంలో అదికారులు అప్రమత్తం అవుతారు. ఇన్ని సమస్యలు ఎదుర్కోంటున్న ఈ ప్రాంతంలో హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబందించి పలుమార్లు స్థానిక ఎంఎల్ఏ ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత ప్రజలు విజ్ఞాపన పత్రాలుకూడా అందజేసారు. ఇప్పటికైనా బాదిత గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జోక్యం చేసుకుని బ్రిడ్జినిర్మాణానికి సహకరించాలని స్తానికులు కోరుతున్నారు.

# ఉత్తమ జోన్ చైర్మన్‌గా లగడపాటి

*వైరా,జులై19,ప్రభాతవార్త:*

లయన్స్ ఇంటర్నేషనల్ 320ఈ రీజియన్6లో జోన్1లో 2022-23 సంవత్సరంలో జోన్ చైర్మన్‌గా అత్యున్నత సేవలు అందించిన లయన్ లగడపాటి ప్రభాకర్‌కు ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు లభించింది. నల్గొండలో జరిగిన అవార్డులు ఫంక్షన్‌లో జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందకున్నారు. జోన్ పరిధిలోని వైరా లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ తల్లాడ, కల్లూరు, మధిర క్లబ్‌లలో అనేక సేవా కార్యక్రమాలకు ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చి జిల్లాలో నెంబర్ వన్‌లో ఉంచి వైరా లయన్స్‌క్లబ్ తల్లాడ, మధిర, కల్లూరు గ్రేట్ విజన్ క్లబ్‌లు చేసిన ప్రతి సేవా కార్యక్రమాలను ఇంటర్నేషనల్ నమోదు చేసే విధంగా కృషి చేసినందుకు ఈ అవార్డు లభించింది. మెంబర్‌షిప్ గ్రోత్ పెంచడం లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా డూస్‌లను సకాలంలో చెల్లించే విధంగా కృషి చేయడం, జోన్ సోషల్‌ను విజయవంతంగా చేసినందుకు లగడపాటి ప్రభాకర్‌కు అవార్డు సర్టిఫికెట్ లభించింది. ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు




రావడం పట్ల జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధుసూదన్‌రావు గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, మైక్రో క్యాబినెట్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, పెరుమాళ్ళ కృష్ణమూరినత, మాదినేని సునీత, వై.బుచ్చిరామారావు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, చింతోజు నాగేశ్వరరావు, సభ్యులు కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, నాళ్ళ నాగేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, తోటకూర శ్రీకాంత్, కిషన్‌రాయ్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఎడతెరిపి లేకుండా భారీ వర్షం





*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 19*

గత రెండురోజులుగా సింగరేణి మండల వ్యాప్తంగా కురుస్తున ్న ఎడతెరిపి లేని వర్షాలకు జన జీవనం అస్తవ్యస్తమైంది. బుదవారం మధ్యాహ ్నం 3 గంటల వరకు మండల వ్యాప్తంగా 40.8 మిమి వర్షపాతం నమోదైనట్లు మండల తాహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పలు చెరువులు,కుంటలలోకి వరద నీరు చేరుకుంటుంది. పేరుపలి పెద్దచెరువు దాదాపు పూర్తిగా నిండింది.కాగా కారేపల్లి -ఇల్లందు ప్రధాన రహదారిలో పోలీస్‌స్టేషన్‌లో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ఈ మార్గం ద్వారా వచ్చే వాహనాలకు ప్రమాదాలు జరుగుతు న్నా ఆర్ అండ బి అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విచారకరం. ఇటీవలే సోషల వెల్‌పేర్ గురుకుల ఉపాధ్యాయురాలు ద్విచక్రవాహనంపై వెళుతూ పడిపోవడంతో గాయాలపాలైన విషయం విదితమే. అదేవిధంగా కారేపల్లి మాదారం రహదారి మార్గంలో తులస్యాతండా వద్ద గత 5 సంవత్సరాలుగా రహదారి మార్గం మరమ్మత్తు చేయాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఇంత వరకు చేపట్టలేదు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 19*

కారేపల్లికి చెందిన తుమ్మలపల్లి విజయ మృతి చెందడంతో బుధవారం బిఆర్ఎస్ మండల అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్‌తో పాటు పలువురు బౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సమాచారం తెలుసుకున్న వైరా శాసనసభ్యులు లావుడా ్య రాములునాయక్ తనయుడు జీవన్‌లాల్ తుమ్మలపల్లి కోటయ్యకు పోన్ ద్వారా పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ పాత్రికేయులు బీమవరపు శ్రీనివాసరావు, మండల కో ఆప ్షన్ సభ్యులు హనీప్, శ్రీను, జవ్వాజి శ్రీనివాసరావు, ఆదెర్ల రామారావు, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాను నమ్మివ్యక్తి భిక్షారెడ్డి

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 19*



ప్రజా సమస్యల పోరాటమే ఎర్రజెండా ఎజెండా అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వ రావు అన్నారు. కారేపల్లి క్రాస్‌రోడ్ వద్ద బుదవారం సిపిఎం నాయకులు భిక్షారెడ్డి సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రబుత్వం ప్రజలకు ఆకర్షణీయమైన హామీలిస్తూ జాతిమత విద్వేషాలపై రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు బిక్షారెడ్డి తుదిశ్వాసవరకు తాను నమ్మిన ఎర్రజెండా సిద్దాంతాన్ని విడవ కుండా అనుసరించిన వ్యక్తి అన్నారు ఈ కార్యక్రమంలో భూక్యా వీరభ ద్రం, కొండబోయిన నాగేశ్వరరావు,మెరుగు సత్యనారాయణ, రేగళ్ల మంగయ్య, ఇంద్రారెడి ్డ, సైదులు, సురభి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేద్దాం

## నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ విస్తృత సమావేశం

*సత్తుపల్లి,జూలై 19, ప్రభాతవార్త:*

జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇప్పటి నుండే కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆపార్టీ పార్లమెంట్ ఇంచార్జి



నాయకులు శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడవల్లి సంతోష్‌లు యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సత్తుపల్లిలో బుధశవారం నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ మండల అ ధ్యక్షులు మరియు పలువురు నాయకలతో పారీన బలోపేతంపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంట్ ఇంచార్జి నాయకులు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షలు ఎడవల్లి సంతోష్‌లు హాజరై రాబోయే ఎన్నికలో



కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ఇప్పటి నుండే మండల స్థాయిలో యూత్ కాంగ్రెస్ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు ఐక్యమత్యంగా పని చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా కృషి చేయాలని వారు సూచించారు. 14 సంవత్సరాల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ ఇబ్బందులకు గురవుతూ వ్యయప్రయాసలను లెక్కచేయకుండా మాజీ మంత్రి , టీపీసీసీ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఆయా మండలాల నాయకులతో కలిసి మాన్యువల్ సభ్యత్వాలు, 45 వేల పై చిలుకు డిజిటల్ సభ్యత్వాలు, గడపగడపకు కాంగ్రెస్, హాత్ సే హాత్ యాత్రతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ధర్నాలు, రాస్తారోకోలు, పలు కార్యక్రమాలలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రత్యేక పాత్ర పోషించారని పలువురు నాయకులు వారిని అభినందించారు. సమావేశంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మోస పూరిత హామీలపై పబ్లిక్ చార్జ్‌షీట్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాలయ సోమిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెదబోయిన దుర్గా ప్రసాద్, సత్తుపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, వేంసూరు, పె నుబల్లి, కల్లూరు, తల్లాడ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు, బొర్రా రవి, కొదమసింహం వంశీ, కిరణ్, పెనుబల్లి మండల పార్టీ ఉపాధ్యక్షుల వడ్లమూడి కృష్ణయ్య, ఆ పార్టీ నాయకలు సదేశ్వరరావు, రాహుల్, మణి, సాయి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షం వల్ల లక్ష టన్నుల బొగ్గుకు అంతరాయం

**-ఓసీల్లో 3.70 లక్షల క్యూ.మి. ఓబికి ఆటంకం -సత్తుపల్లిలో 23.మి.మి వర్షం నమోదు**

*సత్తుపల్లి,జూలై 19, ప్రభాతవార్త:*

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా గత రెండు రోజుల నుండి విపరీతంగా కురుస్తున్న వర్షాల ప్రభావంగా ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలంలోని జేవీఆర్, కిష్టారం ఉపరితల గనులలో వర్షపునీరు చేరడంతో బొగ్గు తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. తుఫాను ప్రభావం మూలంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల జేవీఆర్, కిష్టారం ఓసీలలో వరద నీరు చేరడంతో లక్ష టన్నుల బొగ్గు వెలికి తీయడానికి అంతరాయం ఏర్పడగా, 3 లక్షల 70 వేల క్యూ.మి. (ఓబి) మట్టి వెలికి తీయడానికి ఆటంకం ఏర్పడింది. సత్తుపల్లిలో 23. మి మీటర్లవర్ష పాతం నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి రోజు జేవీఆర్ ఓసీలో



40వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుండగా,(ఓబి) లక్షల 45 వేల క్యూ.మి. వెలికితీస్తున్నారు. రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఈ ఓసీలో 80వేల టన్నుల బొగ్గును వెలికి తీయడానికి అంతరాయం కలుగగా, రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షం వల్ల ఈ ఓసీలలో 2 లక్షల 90 వేల క్యూ.మీ మట్టి వెలికి తీయడానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. కిష్టారం ఓసీలో రోజుకు 8 వేల టన్నుల బొగ్గు వెలికి



తీస్తుండగా, ఓవర్ బర్డెన్ 45 వేల క్యూ,మి. మట్టి తీస్తుండగా, రెండు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల ఈ ఓసీలో 16 వేల టన్నుల బొగ్గు నిలిచిపోగా, 90 వేల క్యూ.మి. మట్టి వెలికి తీతకు అంతరాయం కలిగిందని అ ధికారులు పేర్కొంటున్నారు. ఈ వర్షం వల్ల ఓసీలలోకి వెళ్లడానికి దారులు బురదమయం కావడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఓసీలలో చేరిన వరద నీటిని వెలికితీసే పనిలో అధికారులు నిమఘ్నమయ్యారు.

# ముగిసిన ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్

## - పంచాయతీ కార్యదర్శులచే జరిమానాలు

*తల్లాడ, జులై 19, ప్రభాతవార్త*

ఉపాధి హామీ పథకంలో గత నాలుగు సంవత్సరాల నుంచి మంజూరైన పనులు, చేసిన



వివరాలను గత 17 రోజుల నుండి సోషల్ ఆడిట్ కోసం చేపట్టిన కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ మేరకు మంగళవారం 20 పంచాయితీల్లో సోషల్ ఆడిట్ పూర్తి కాగా,




బుధవారం 7 పంచాయితీలను చేపట్టిన పనుల వివరాలను డిఆర్‌పిలు వివరించారు. అయితే ఫీల్డ్ అసిస్టెంట్లు లేని సమయంలో పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించగా ఎక్కువ శాతం వారికే సోషల్ ఆడిట్ బృందం జరిమానాలు విధించినట్లు తెలిసింది. కొంత మంది డిఆర్‌పిలు కఠినంగా వ్యవహరించినట్లు తెలిసింది. అడిషనల్ డిఆర్‌డిఓ డి. శిరీష, ఏపిడి లలితకుమారి, ఎస్ఆర్‌పి వెంకన్న, అంబుట్మెంట్ అభిలాష్, రమేష్, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఏపిఓ కోటయ్య, డిఆర్‌పిలు అనూష, ప్రియాంక, రమేష్, కిషోర్, ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, పలువురు పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




# రాజకీయ పార్టీ ప్రతినిధులతో తహశీల్దార్ సమావేశం



*పెనుబల్లి, జులై 19, ప్రభాతవార్త*

ఓటు హక్కు వినియోగం, నూతన పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం తహశీల్దార్ రమాదేవి తమ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీ నాయకులు సలహాలు, సూచనలు కోరారు. కొత్త పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయడంపై రాజకీయ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. 18 ఏళ్ళు నిండి ప్రతి ఒక్కరు ఓట్ల కోసం 6 ఫాం, ఓటును ఒక చోటు నుండి మరొక చోటికి మార్చుకునేందుకు ఫాం 8 వినియోగించుకోవాలన్నారు. ఓటు తొలిగింపు ఫాం 7తో ఫిర్యాదు చేసిన వ్యక్తి ఆధారం చూపితో తొలగించవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి ఈవిఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు మొబైల్ సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, సిపిఎం కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కాంగ్రెస్ నాయకురాలు బుక్కా కృష్ణవేణి, టీఆర్ఎస్ నాయకులు ముక్కెర భూపాల్‌రెడ్డి, బిఎస్పి నాయకులు తడికమళ్ళ చిరంజీవి, బిజేపి నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జేవీఆర్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

*సత్తుపల్లి, జూలై 19, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఆధ్యాపక పోస్టులు తాత్కాలిక ప్రాతిపధికన నియమించేందుకు అధ్యాపకుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు బుధవారం పత్రికలకు తె లిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుశారం 2023- 24 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు (1), ఇంగ్లీష్ (1), డైరీ సైన్స్ (1), హిస్టరీ (1) పోస్టులకు సంబంధించిన అతిధి అధ్యాపకుల నియామకాలు ఈనెల 22న ఉదయం. 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పీజీ 55 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని, నెట్, సెట్, పీహెచ్‌డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్ధులు ఈనెల 21 సాయంత్రం 4.గంటల లోగా పూర్తి బయోడెటాగల ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 9963329249 ని సంద్రించాలని ప్రిన్సిపల్ పానెం రామచంద్రరారవు కోరారు.

## పిల్లలకు ఆల్‌బెండజోన్ మాత్రలు వేయించండి

*సత్తుపల్లి, జూలై 19, ప్రభాతవార్త:*

ప్రపంచ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం సత్తుపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలు మరియు మున్సిపాలిటీ వార్డులలో 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్‌బెండజోన్ మాత్రలు వేయించాలని గంగారం ప్రాథమిక వైద్యధికారి డా. అవినాష్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. సత్తుపల్లి మండలంలోని అర్బన్ మరియు రూరల్ ప్రాంతంలో 1 నుండి 19 సంవత్సరాలలోపు 20 వేల 976 మందికి పైగా పిల్లలున్నారని, వీరందరికీ కూడా నేడు మాత్రలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. నులిపురుగుల దినోత్సవం సందదర్భంగా అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పిల్లందరికీ నులిపురుగులమాత్రులను వేసేందుకు నూటికి నూరు శాతం పిల్లలకు అ ందే విధంగా సర్పంచ్, అధికారులు కృషి చేయాలని డా. అవినాష్ కోరారు. ఎవరైనా పిల్లలు ఏదైనా కారణాల చేత తీసుకోక పోతే అట్టి పిల్లలకు ఈనెల 26న వేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి అవినాష్ పేర్కొన్నారు.

## పంచాయతీ కార్మికుల బిక్షాటన



**కామేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** కామేపల్లిలో గ్రామ పంచాయితీ కార్మికులు బుధవారం బిక్షాటన చేశారు.న్యాయమైన సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ నిరవధిక సమ్మెలో భాగంగా 14వ,రోజు జోరు వానలో సైతం బిక్షాటన చేశారు.గ్రామ పురవీదుల్లో జోలె పట్టి బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు.జాతిపిత మహాత్మాగాంధీకి మెమోరాండంను సమర్పించారు.కార్మికుల సమస్యలపై సర్కార్ అలసత్వం తగదని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల నాయకులు భాగం రామారావు, జీపీ కార్మిక సంఘం నాయకులు నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లికార్జునరావు,శీలపాక శేషయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం నాయకులు వర్ల ఈసాక్,మేకల రామారావు, జర్పుల దశరథ్, వీరు, అజ్మీర రమేష్ నాయక్, నవీన్, కన్నెబోయిన హనుమంతరావు, పెరుగు శ్రీను, భక్తియా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతిరాం, రామా, సురేష్,వంశీ,భాష, వెంకన్న,తిలక్, సర్వయ్య, సంపత్,బి.కృష్ణ,రాందాస్,లక్ష్మయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ద్వారానే దళితుల అభివృద్ధి సాధ్యం



**కామేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** కేసీఆర్ దళితుల ఆర్ధికాభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబందు పథకమని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆడెపు బిక్షపతి, మీడియా అధికార ప్రతినిధి గుండ్ల రవిబాబు, మండల నాయకులు కన్నమాల రాంబాబులు అన్నారు. లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ...అటువంటి పథకాన్ని దేశంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి రూప కల్పన చేయలేదని అన్నారు.రాజకీయ పబ్బం కోసం వాడుకుంటే సహించమని హెచ్చరించారు.రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన కులంగా గుర్తించి సిఎం కేసీఆర్ దళితులకు ఈ బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. 70ఏళ్ళలో ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితుల గోస మాత్రం మారలేదని, కేసీఆర్ వచ్చిన తర్వాతనే దళిత కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ ద్వారానే దళితుల అభివృద్ధి సాధ్యమని దీంతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని వివరించారు.ఎమ్మెల్యే హరిప్రియకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీలో గుబులు పడుతోందని అన్నారు. కామేపల్లిలో మెజార్టీ దళిత కుటుంబాలు హరిప్రియ వెంటే ఉన్నారని పేర్కొన్నారు.ఈ పథకం అమలుతో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ గండి కొడుతుందోనని భావించి ఎలాగైనా దీనిని అడ్డుకోవాలని కుట్రతో ఎమ్మెల్యేపై అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. అమాయకులైన దళిత కుటుంబాల్లో చిచ్చురేపి ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అలజడి సృషించడానికి ప్రయత్నిస్తే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.కాంగ్రెస్ నాయకులు తమ ఆస్తిత్వాన్ని కోల్పోతామని చేసే అర్ధ రహిత వ్యాఖ్యాలు తప్ప దానిలో ఇసుమంత నిజం లేదన్నారు.ప్రతి దానిని రాజకీయాలతో ముడిపెట్టి హరిప్రియపై నిందారోపణలు చేస్తే ఖబాడ్దార్ అంట వారు హెచ్చరించారు.కామేపల్లిలో ఎవ్వరూ చేయని విధంగా 600సీసీ రోడ్లు వేసి 60ఏళ్ళు కాంగ్రెస్ చేయని అభివృద్ధి ఎమ్మెల్యే హరిప్రియ నాయకత్వంలో జరిగిందన్నారు.కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల్లో దళితులను అభివృద్ధి పరిచే ఒక్క పథకమైన ఉంటే చెప్పగలరని సూటిగా ప్రశ్నించారు.ఈ సమావేశంలో కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, దళితబందు కమిటీ సభ్యులు ఆదూరి ప్రసాద్, గోపిసత్యనారాయణ, బాసిత్‌నగర్ ఉప సర్పంచ్ పాముల హుస్సెన్, సొసైటీ డైరెక్టర్స్ పింగళి నాగభూషణం, ముప్పాళ్ళ రాము, ఏనుటి రామనర్సయ్య, మేదర శ్రీను, కాళంగి విజయరాజు, ఉబ్బని నాగార్జున్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సును జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీ ఉదయం 9గంటలకు నేలకొండపలి ్ల లోని శ్రీవాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఆసొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు బుధవారం స్దానిక విలేకరులకు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, విశిష్ట అతిధులుగా జిల్లా వ్యవసాయ అధికారిణి యం.విజయనిర్మల, జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ అధికారిణి జి.అనసూయ, జిల్లా మత్స్య సహయ సంచాలకులు డి.ఆంజనేయస్వామి, ఆత్మీయ అతిధులుగా పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ రైతు సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## సమ్మె, దీక్షలకు రాయల సంఘీభావం



**నేలకొండపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా నేలకొండపలి ్లలోని పిఎస్సార్ సెంటర్ నందు రిలే నిరాహారదీక్ష చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిభిరాన్ని బుధవారం టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. ఈ శిభిరాన్ని సందర్శించి మద్దతును సంఘీభావంను తెలిపిన వారిలో మండల కాంగ్రేస్ మహిళా అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షులు ములుగురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, ప్రఛార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, గండారపు సైదయ్య, సుధాకర్, ఉస్మాన్, కొలికపొంగు వీరబాబు, వీరయ్య, బుచ్చిరాములు, భూక్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే, గత 24 రోజులుగా నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు చేస్తున్న నిరసన నిరాహారదీక్ష శిభిరాన్ని బుధవారం టిపిసిసి మెంబర్

రాయల నాగేశ్వరరావు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, యువజన కాంగ్రేస్ నాయకులు యడవల్లి నాగరాజు, చిట్యాల రమేష్, ధనవత్ సంతోష్‌లు సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. ఈ నిరాహారదీక్ష శిభిరంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, నాయకులు బి.రాములు, ఇ.బాల్య, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అతిధి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**నేలకొండపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరానికి గాను నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అతిధి అధ్యాపకుల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి బుధవారం స్దానిక విలేకరులకు తెలిపారు. ఇంగ్లీష్ , పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్‌లలో ఒక్కొక్కటి చొప్పున ఖాళీలు ఉన్నాయని ఆమె చెప్పారు. సంభందిత సబ్జెక్ట్‌లో పీజీలో ఎస్సీ, ఎస్టీలకు 50శాతం ఇతరులకు 55శాతం మార్కులు కల్గి ఉండాలని ఆమె చెప్పారు. నెట్, స్లెట్, సెట్, పిహెచ్‌డి, బోధనానుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆమె అన్నారు. బయోడేట, విద్యార్హత, కుల ధ్రువీకరణ, ఇతర సర్టిఫికెట్‌లతో పూర్తి చేసిన ధరఖాస్తుతో ఫారాలను ఈ నెల 22వ తేదీలోగా కళాశాలలో సమర్పించాలని ఆమె కోరారు. అలాగే, కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ




## పత్రిక విలేకరి ఇంటిపై దాడి చేయడం పిరికిపంద చర్య



**తిరుమలాయపాలెం, జూలై 19, ప్రభాతవార్త :** సీపీఎం పార్టీ కార్యకర్తల నాయకుల జోలికొస్టే పాతాళానికి తొక్కేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో బోడపట్ల సతీష్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి కారు అద్దాలతో పాటు ఇంట్లో ఉన్న సమాన్లను ధ్వంసం చేసి కంప్యూటర్ హార్ట్ డిస్కలను ఎత్తుకుపోయని సంఘటన చోటు చేసుకోగా సమాచారం తెలుసుకున్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సతీషన ఇంటి వద్ద దాడికి పాల్పడిన ఘటనలను పరిశీలించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి మనోదైర్యం కల్పించారు. మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సతీష్ ఎదుగుదల చూడలేక కొందరు దుండగులు ఈ ఘటనకు పాల్పడ్డారని వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ వరాల శ్రీనివాస్‌తో ఫోన్‌లో తమ్మినేని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి రమేష్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, డీవైఎఫ్ఐ నాయకులు బషీర్, కెవీపీఎస్ మండల కార్యదర్శి నాగటి సురేష్, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులను వినియోగించుకోండి

### -కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడి



**నేలకొండపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** పచ్చిరొట్ట ఎరువులను రైతులు వినియోగించుకోవాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. బుధవారం రాజేశ్వరపురం గ్రామం నందు రైతుల పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము, పిల్లి పెసర వలన ఉపయోగాలను ఆయన రైతులకు వివరించారు. నారు మడులను ఆయన పరిశీలించి వాటి కోసం తీసుకోవాల్సిన యాజమాన్య పద్దతులను ఆయన తెలిపారు. నారు పీకటానికి వారం రోజుల ముందు ఒక ఎకరం నారుమడికి ఒక కిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను వేయాలని ఆయన సూచించారు. అలాగే, పత్తి పొలాలను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏఏవో నిఖిల, పలువురు రైతులు పాల్గొన్నారు.

## రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**కురవి, జూలై19, ప్రభాతవార్త** మండలంలోని గుండ్రాతిమడుగు క్లస్టర్ పరిధిలో అర్హులైన రైతులు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ధరఖాస్తు చేసుకునేవారు పట్టదారు పాస్‌పుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, ఎల్ఐసి నామినేషన్ ఫారాన్ని తీసుకరావాలన్నారు. గత సంవత్సరం పట్టాదారు పాసుపుస్తకం ఉండి అందు బాటులో లేకపోవండంతో మీ పట్టాదారు పాసుపుస్తకం సంబందిత మొబైల్‌ఫోన్‌లకు వాట్సప్ చేయడం జరిగిందని అలాంటి తప్పనిసరిగా రైతువేధికను సందర్శించి జీరాక్స్‌లు సమర్పించాలన్నారు.

# టీఎస్ ఐపాస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



**ఖమ్మం , జూలై 19, ప్రభాతవార్త ః** జిల్లాలో యూనిట్ల స్దాపనకు టీఎస్ ఐపాస్ ద్వారా వచ్చిన ధరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా స్దాయి టీఎస్ ఐపాస్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాటాడుతూ.... జిల్లాలో 61యూనిట్ల స్దాపనకుగాను 100అనుమతులకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయన్నారు. 88దరఖాస్తులను అనుమతించడం జరిగిందని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌కు సంబంధించి 2 ధరఖాస్తులు అనుమతి కొరకు పరిశీలనలో ఉన్నాయన్నారు. విద్యుత్ శాఖకు సంబందించి 1 దరఖాస్తులకు గాను అనుమతుల ప్రక్రియ ప్రగతిలో ఉందన్నారు. ప్యాక్టరీలకు సంబంధించి 2దరఖాస్తులకు గాను 1 దరకాస్తులు అనమతి ఇవ్వగా 1 దరఖాస్తు పరిశీలనలో ఉన్నాయన్నారు. పట్టన ప్రణాళిక విభాగానికి సంబంధించి 2ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పరిశీలన ప్రక్రియలో ధరఖాస్తులు తిరస్కరించక, దరఖాస్తు దారునితో ఆయా అనుమతికి కావాల్సినవి సమర్పణకు వారికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ అజయ్‌కుమార్, ఎల్డీఎం శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖ అదికారి కిషన్‌రావు, ఇడీఎస్సీ కార్పొరేషన్ నవీన్, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి కృష్ణనాయక్, ఏడి మైన్స్ సంజయ్ కుమార్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయ ప్రకాష్, జిల్లా భూగర్బ జల శాఖాధికారి శ్యాం ప్రసాద్ నాయక్, అదికారులు పాల్గొన్నారు.

# వర్షాలు, వరదలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** రెండు రోజుల పాఉట భారీ వర్షాలు పడనున్నాయని వర్షాలు, వరదలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా తెలిపారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బైరాగులపాడు, సున్నంబట్టి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపైకి వర్షపు నీరు చేరడంతో ఆ ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ .. గోదావరి వరదలు పెరిగితే సున్నంబట్టి గ్రామ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని, ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆమె తెలిపారు. ఇంకా రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్న దృష్ట్యా ఎటువంటి నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేస్తూ వరదలు, వర్షాల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా సున్నంబట్టి గ్రామంలో ఉన్న ప్రజల వివరాలను వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యల పట్ల జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మణీధర్, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఏవో నవీన్‌కుమార్, విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జుంజురి లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

**మణుగూరు, జులై19, ప్రభాతవార్త.** సింగరేణ సంస్థ మణుగూరు ఏరియాలో వరుసగా రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు మణుగూరు ఓసీ, పీకేఓసీ-4, ఓసీ-2 గనుల్లోకి, క్వారీలోకి వర్షపు నీరు చేరింది. దీంతో ఓవర్ బర్డెన్(ఒబి)కోల్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. వర్షాలకు రోడ్లన్నీ బురదమయం కావంతో యంత్రాలు నడిచే పిరిస్థితి లేక ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గనుల్లో చేరిన వర్షపు నీరును పంపుల ద్వారా మోటార్లతో తోడేస్తున్నారు. నిల్వవున్న బొగ్గును సరఫరా చేస్తున్నట్లు బొగ్గ ఉత్పత్తి, ఓపీబీ ఉత్పత్తికి నష్టం జరిగినట్లు అంచనా. మణుగూరు ఏరియాలో 28మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏరియా అధికారులు తెలిపారు.

# మణుగూరుకు జలశోభ

**-అద్భుతంగా రథం గుట్ట జలపాతాలు**

**-తరలివస్తున్న జనం**

**మణుగూరు, జులై19, ప్రభాతవార్త.**



మణుగూరు మండలంలోని రథంగుట్ట వద్ద జలపాతాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. రథంగుట్టపై నుండి 30అడుగుల ఎత్తునుండి నీరు పడుతుంది. రథంగుట్ట జలపాతాలు అద్భుతంగా చూడ మనోహరంగా ఉంది. దీంతో మణుగూరుకు జలశోభ సంతరివచుకుంది. ప్రకృతి వడిలోనుండి వచ్చే జలపాత అందాలను చూసేందుకు జనం భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. కొండపై నుండి పడే నీళ్ళలో చిన్న, పెద్ద తేడా లేకుండా జలకాలాడుతూ కేరింతలు కొడుతున్నారు.

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా అభిలాష అభినవ్





**ఖమ్మం, జూలై 19, ప్రభాతవార్త ః** ఖమ్మం స్దానిక సంస్దల అదనపు కలెక్టర్‌గా అభిలాష అభినవ్ బుధవారం ఉదయం పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కలెక్టర్, స్దానిక సంస్దల అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌బాబాద్ జిల్లా స్దానిక సంస్ధల అదనపు కలెక్టర్‌గా పనిచేయుచున్న అభిలాష్ అభినవ్‌ని ప్రభుత్వం ఇటీవల ఖమ్మం జిల్లాకు బదిలీ ఏసింది. అదనపు కలెక్టర్ స్వస్దలం బీహార్ రాష్ట్రం పాట్నా కాగా 2017సివిల్ సర్వీస్ పరీక్షల్లో 18ర్యాంక్ సాధించారు.

# చిన్ననల్లబెల్లి గ్రామం వద్ద నెలకొరిగిన భారీ వర్షం

**-భద్రాచలం -చర్ల ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం**

**-చెట్టును తొలగించిన అధికారులు, గ్రామస్తులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని చిన్ననల్లబెల్లి గ్రామసమీపంలో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై ఒక భారీ వృక్షం నెలకొరిగి రాకపోకలకు అంతరాయం కలిగింది. దుమ్ముగూడెం మండలంలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి చిన్ననల్లబెల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారిపై భారీ వృక్షం రహదారికి అడ్డంగా నేలకొరిగింది. దీంతో ఆ రహదారిపై వెళ్ళే వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. అటు వైపుగా వెళ్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అధికారులు గ్రామస్తులు సహాయంతో భారీ వృక్షాన్ని తొలగించారు. సుమారు 4 గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వృక్షాన్ని తొలగించడంతో రాకపోకలు పునఃరుద్దరణ అయ్యాయి.

